ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

MONDAY 22ND DECMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 262 COST : 3\- KHAMMAM, TELANGANA

సోమవారం 22 డిసెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 262 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## విశాఖలో దంచేసిన జెమీమా..

వన్డే ఛాంపియన్ భారత జట్టు తొలి సిరీస్‌ను విజయంతో ఆరంభించింది. విశాఖపట్టణంలో జెమీమా రోడ్రిగ్స్ (69 నాటౌట్) క్లాస్ ఇన్నింగ్స్‌తో చెలరేగగా శ్రీలంకను చిత్తుగా ఓడించింది. ప్రపంచకప్ ఫామ్‌ను కొనసాగించిన జెమ్మీ.. స్మృతి మంధాన(25)తో హాఫ్ సెంచరీ భాగస్వామ్యంతో విజయానికి బాటలు వేసింది. మంధాన ఔటైనా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(15 నాటౌట్)తో కలిసి కూల్‌గా ఆడిన జెమ్మీ.. టీమిండియాను 8 వికెట్లతో గెలిపించింది. మరో 5 ఓవర్లు మిగిలి ఉండగానే ప్రత్యర్థిని మట్టికరిపించిన భారత్ ఐదు టీ20ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది.స్వదేశంలో ఇటీవలే వన్డే ప్రపంచకప్ పట్టేసిన టీమిండియా.. టీ20 వరల్డ్‌కప్ సన్నద్ధతను ఘనంగా ఆరంభించింది. శ్రీలంకతో విశాఖలో జరిగిన తొలి టీ20లో భారత్ భారీ విజయం సాధించింది.

# రోడ్డు మీద కాదు.. అసెంబ్లీలో చర్చిద్దాం రా!

- కృష్ణా, గోదావరి జలాలపై సభలో చర్చకు సిద్ధమా?
- సభకు వస్తే గౌరవంగా చూసుకునే బాధ్యత నాది..
- బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు సీఎం రేవంత్ సవాల్
- కృష్ణా జలాల్లో 36% చాలని సంతకం చేసింది కేసీఆరే
- అందుకు తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- ఏపీలోని పట్టిసీమ ప్రాజెక్టును పొగిడింది కేసీఆరే
- ఆయన సభలు పెట్టిన చోటల్లా ఆ వీడియోలు ప్రదర్శిస్తాం
- ఉమ్మడి ఏపీలో కంటే కేసీఆర్ పాలనలో ఎక్కువ అన్యాయం
- కరడుగట్టిన నేరస్థుడైనా మారతాడు.. కేసీఆర్ మాత్రం జంకు లేకుండా రంకు మాటలు మాట్లాడుతున్నారు
- కేసీఆర్, కేటీఆర్‌లు ఆర్థిక ఉగ్రవాదులు
- కూలేశ్వరం లేకున్నా తెలంగాణలో రికార్డు స్థాయిలో వరి
- మీడియాతో ఇష్టాగోష్ఠిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, డిసెంబరు 21(అక్షరం న్యూస్)

'కృష్ణా జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పదేళ్ల పాలనలోనే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగింది. కృష్ణా జలాల్లో ఏపీకి 511 టీఎంసీలు (64 శాతం), తెలంగాణకు 299 టీఎంసీలు (36 శాతం) చాలు అని సంతకం పెట్టింది కేసీఆరే. ఆ సంతకంతో మహబూబ్‌నగర్, రంగారెడ్డి, ఖమ్మం జిల్లాలకు మరణ శాసనం రాసిందీ ఆయనే. ఆ పాపానికి ప్రజలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలి. ఉమ్మడి రాష్ట్రం కంటే కేసీఆర్ సీఎంగా ఉన్న పదేళ్లలోనే తెలంగాణకు నీటి విషయంలో ఎక్కువ నష్టం జరిగింది. కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైన భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్‌ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ఎత్తిపోతల పథకం... ఇలా కృష్ణా నదిపై ఉన్న ఒక్క ప్రాజెక్టును కూడా పదేళ్లలో పూర్తిచేయలేకపోయారు. అసలు కృష్ణా, గోదావరి జలాల విషయంలో ఇప్పటివరకు ఎప్పుడేం జరిగింది? ఎవరేం చేశారు? అని చర్చించేందుకు జనవరి రెండో తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు పెడతాం. కేసీఆర్ రావాలి. చర్చలో పాల్గొనాలి. ఒకరోజు కృష్ణా జలాల మీద, మరో రోజు గోదావరి జలాలపై చర్చిద్దాం. ఒక్కో అంశంపై రెండేసి రోజులు చర్చకు సిద్ధమన్నా సరే' అని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణకు ద్రోహం చేసిందే కేసీఆర్ అని... అసెంబ్లీకి వస్తే ఆ ద్రోహిని నిలదీస్తామని అన్నారు. సభలో ఆయన గౌరవానికి భంగం కలగకుండా చూసుకునే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. కేసీఆర్ క్రియాశీల రాజకీయాల్లో లేరని, సభకు వచ్చి చర్చిస్తేనే ఉన్నట్లని వ్యాఖ్యానించారు. రోడ్డు మీద కాదు... అసెంబ్లీలో నీళ్లు-నిజాలపై చర్చిద్దామని సూచించారు. 'కేసీఆర్ సభకు రాకుంటే ఆయన చెంచాలతో చ ర్చించాలా? వారికేం తెలుసు' అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం తన నివాసంలో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

### కేసీఆర్ మారాడేమో అనుకున్నా...

అసెంబ్లీ ఎన్నికలు అయిన రెండేళ్ల తర్వాత, పార్లమెంటులో గుండుసున్నా అయ్యాక, కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓడిపోయాక, పంచాయతీ ఎన్నికల్లో పత్తా లేకుండా పోయాక అయినా కేసీఆర్ బయటికొచ్చారు.. సంతోషం. ప్రజల తీర్పుల తర్వాత అయినా ఆయన మారారేమో అనుకున్నా. కానీ రెట్టించిన ఉత్సాహంతో అబద్ధాలు చెప్పారు. కేసీఆర్‌కు తెలంగాణ ప్రజల జ్ఞాపకశక్తి మీద నమ్మకం లేదేమో కానీ.. నాకు ఉంది. అందుకే కేసీఆర్ చేసిన పాపాలు, ఘోరాలకు ప్రజలు ఎప్పటికప్పుడు ఎన్నికల్లో తీర్పులు ఇస్తూనే ఉన్నారు. కరడుగట్టిన నేరగాడు అయినా కొంత మారతాడు. కానీ, కేసీఆర్ మాత్రం జంకులేకుండా రంకు మాటలు మాట్లాడుతూనే ఉన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 36 శాతం వాటా చాలని శాశ్వతంగా రాసిచ్చేసిందే కేసీఆర్. ఇది దాచిపెట్టి ప్రజలను తప్పుదారి పట్టించే మాటలు మాట్లాడుతున్నారు. మేం వచ్చాకే కృష్ణా జలాల్లో సగం వాటా కావాలని కొట్లాడుతున్నాం.

### ఏపీ జలదోపిడీకి దోహదం చేసిందే కేసీఆర్

కర్ణాటక నుంచి కృష్ణా నీళ్లు తెలంగాణలోకి ప్రవేశించగానే జూరాల నుంచే ఆ నీటిని ఒడిసిపట్టాలి. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని తీసుకోవాలి. కానీ కేసీఆర్ నీరంతా రాయలసీమకు వెళ్లాక అక్కడి నుంచి తెలంగాణకు తీసుకునేలా ఒప్పుకున్నారు. మూతి దగ్గర నుంచి తీసుకోవాల్సింది తోక

➢ మిగతా 2వ పేజిలో..



## బీఆర్‌ఎస్‌ను రాష్ట్ర ప్రజలు మరిచిపోయారు

- తెలంగాణలో ఆ పార్టీకి భవిష్యత్తు లేదు
- రాష్ట్రంలో ఓటీపీ రాజకీయాలు చెల్లవు
- కేసీఆర్ బయటకు రావడం అలాంటిదే..
- కాంగ్రెసకు ప్రత్యామ్నాయం మా పార్టీయే
- బీజేపీ కార్యకర్తలను వేధించడానికే 'విద్వేషపూరిత ప్రసంగ' బిల్లు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

హైదరాబాద్, డిసెంబరు 21(అక్షరం న్యూస్)

రాష్ట్రంలో బీఆర్‌ఎసకు భవిష్యత్తు లేదని, ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు మరచిపోయారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెసకు ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని స్పష్టం చేశారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణాలో వన్ టైం పాలిటిక్స్(ఓటీపీ) చెల్లబోవని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఉద్దేశించి విమర్శనాస్త్రాలు సంధించారు. 'నెలల తరబడి ఫాంహౌజ్‌లో ఉండిపోయిన కేసీఆర్ ఇప్పుడు బయటకు రావడం ఓటీపీ లాంటిదే. ఆయన మళ్లీ ఫాంహౌజ్‌కు వెళ్లిపోతారు.. మళ్లీ వస్తారు.. మళ్లీ ఫాంహౌజ్‌కి వెళతారు.' అని ఎద్దేవా చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పనితీరును,

➢ మిగతా 2వ పేజిలో..

## అజాత శత్రువు వాజపేయి

**విలువలకు పట్టం కట్టిన గొప్ప నేత.. ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్**

**రాజమహేంద్రవరం, కాకినాడల్లో వాజపేయి విగ్రహావిష్కరణ**



రాజమహేంద్రవరం/కాకినాడ, డిసెంబరు 21( (అక్షరం న్యూస్)

మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి అజాత శత్రువని ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ అన్నారు. 'అటల్-మోదీ సుపరిపాలన యాత్ర'లో భాగంగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన వాజపేయి కాంస్య విగ్రహాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. వాజపేయి దేశానికి విశేషమైన సేవలందించారని కొనియాడారు. ఛత్తీస్‌గఢ్ రాజధాని నయా రాయ్‌పూర్‌కు అటల్‌నగర్‌గా నామకరణం చేశామన్నారు. కాగా, దేశానికి దిశానిర్దేశం చేసిన నేత వాజపేయి అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. కాకినాడ రామారావుపేట మూడులైట్ల కూడలిలోని మున్సిపల్

➢ మిగతా 2వ పేజిలో..



## సమ్మక్క-సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

**జనవరి 28 నుంచి 31 వరకు ఉత్సవం నిర్వహణ**

హైదరాబాద్, ములుగు, డిసెంబరు 21(అక్షరం న్యూస్)

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరిగే వనదేవతల మహాజాతర పోస్టర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో ఆదివారం ఈ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి సీతక్క, కొండా సురేఖ, అడ్లూరి లక్ష్మణ్‌లతో కలిసి ఈ పోస్టర్‌ను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 28-31 వరకు మేడారంలో సమ్మక్క-సారలమ్మ మహాజాతర జరగనుందన్నారు. జనవరి 28(బుధవారం) సాయంత్రం 6 గంటలకు సారలమ్మ కన్నెపల్లి నుంచి మేడారం గద్దెకు చేరుకుంటుంది. సారలమ్మతో పాటు గోవిందరాజు, పగిడిద్దరాజు

➢ మిగతా 2వ పేజిలో..

## రెండేళ్లు మౌనంగా ఉన్నా.. తప్పదు కాబట్టే బయటకు వచ్చా

- ప్రభుత్వానికి రియల్ ఎస్టేట్ దందా తప్ప.. ఏవీ పట్టడంలేదు
- రాష్ట్రానికి వచ్చే నీళ్లను కూడా కాపాడలేని దద్దమ్మ ప్రభుత్వం
- చంద్రబాబు కుట్రతోనే పాలమూరు ప్రాజెక్టు డీపీఆర్ వెనక్కి
- దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మౌనం వహిస్తోంది?
- బీజేపీ మొదటి నుంచీ తెలంగాణకు శనిలా వ్యవహరిస్తోంది
- కాంగ్రెస్, టీడీపీ పాలమూరుకు ద్రోహం చేశాయి
- సర్వభ్రష్ట కాంగ్రెస్ సర్కారుపై పోరాటం చేస్తాం
- రాష్ట్రంలో శాంతిభద్రతల్లేవ్.. నేరాలు పెరిగాయి
- అలవికాని హామీలిచ్చి, ప్రజలను రెచ్చగొట్టి మోసం చేశారు
- ఫార్మాసిటీ భూములను అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారు
- వైజాగ్‌లో స్టార్‌హోటళ్ల వంటమనుషులతో ఎంవోయూలు
- బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్

➢ 2వ పేజిలో..

# రెండేళ్లు మౌనంగా ఉన్నా.. తప్పదు కాబట్టే బయటకు వచ్చా

హైదరాబాద్, డిసెంబరు 21 (అక్షరం న్యూస్) : "ఇప్పటివరకు ఓ లెక్క.. రేపటి నుంచి మరో లెక్క. నేనే వస్తున్నా.. తోలు తీస్తా. ప్రజలతో కలిసి కాంగ్రెస్ భరతం పడతా" అని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంతసేపూ రియల్ ఎస్టేట్ దందా తప్ప.. ప్రజా సంక్షేమం పట్టడంలేదన్నారు. అన్ని రంగాలను కుదేలు చేస్తున్న సర్వభ్రష్ట కాంగ్రెస్ సర్కారుపై పోరాటం చేస్తామని ప్రకటించారు. వారికి ఇన్నిరోజులు అవకాశం ఇచ్చామని, ప్రజలకేదో మంచి చేస్తారని ఇంతకాలం మౌనంగా ఉన్నానని, తప్పదు కాబట్టే బయటకు వచ్చానని తెలిపారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేతల సంయుక్త సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చే నీళ్లను కూడా కాపాడలేని దద్దమ్మ ప్రభుత్వమన్నారు. కేవలం 40 టీఎంసీలు చాలునంటూ కేంద్రానికి ఎలా లేఖ రాస్తారని ప్రశ్నించారు. తెలంగాణకు బచావత్ ట్రైబ్యునల్ 90 టీఎంసీల నీటి కేటాయింపులు చేసిందని తెలిపారు. అదనంగా వచ్చేవాటితో కలిపి 165 టీఎంసీల వరకు తీసుకెళ్లవచ్చని, దాంతో పాలమూరులో ఆరున్నర లక్షల ఎకరాలతోపాటు మరో కొంత కలిపి మొత్తం 13 లక్షల ఎకరాలకు నీరు వస్తుందని భావించామని చెప్పారు. తద్వారా పాలమూరు జిల్లాకు ఉపశమనం లభిస్తుందని అనుకున్నామన్నారు. కానీ, కేంద్రం కొత్తగా తాఖీదు ఇచ్చిందని, అందుకు కాంగ్రెస్ ఎందుకు తల ఊపుతోందని మండిపడ్డారు. 45 టీఎంసీలు ఇవ్వమని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ ఎలా లేఖ రాస్తారని ప్రశ్నించారు. సర్కారుకు సంబంధించి ప్రతి విషయం లోనూ చెక్ చేస్తామన్నారు. అనేక అంశాలపై పోరాడుతు న్నామని, భూ దందాలపై కొట్లాడుతున్నామని తెలిపారు.

### ఇక మౌనంగా ఉండేది లేదు..

గోదావరి జలాల దోపిడీ జరుగుతుంటే.. ఎవరి ప్రయోజనాల కోసం చప్పుడు చేయకుండా ఉన్నారని కేసీఆర్ ప్రశ్నించారు. ఇక నుంచి తానే స్వయంగా రంగంలోకి దిగుతానన్నారు. రెండు మూడు రోజుల్లో పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహిస్తామని, ప్రతి ఊరిలో డప్పు కొడతామని, జలదోపిడీపై ఎండగడతామని ప్రకటించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఎవరితోనైనా కొట్లాడతామన్నారు. రాష్ట్ర హక్కులను రక్షించుకోవాలని, ఈ విషయంలో తాను మౌనంగా ఉండేదిలేదన్నారు. పాలమూరుపై కేంద్రం తీరును నిలదీస్తామన్నారు. 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో, 20ఏళ్ల టీడీపీ పాలనలో పాలమూరు జిల్లాను కోలుకోలేని దెబ్బకొట్టారని ఆరోపించారు. భీమా ప్రాజెక్టు, తుంగభద్ర ఎడమకాల్వ ద్వారా 174 టీఎంసీల నీరు పాలమూరు జిల్లాకు రావాల్సి ఉందన్నారు. నిజానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏర్పాటే.. తెలంగాణకు పెనుశాపంగా మారిందని, అందులో ఉమ్మ డి పాలమూరు జిల్లా చాలా నిరాదరణకు గురైందని తెలిపారు. సమైక్య రాష్ట్రంలో నీళ్లు అడగలేదని, అయి నా.. జూరాలను అక్కడే కట్టాలని 70 టీఎంసీల నీటి ని ట్రైబ్యునల్ స్వయంగా కేటాయించిందని పేర్కొన్నారు. ఇదంతా 1974-76 మధ్య జరిగిందని, అప్పటి సీఎం అంజయ్య పునాదిరాయి వేస్తే.. పట్టించుకున్నవారే లేరని అన్నారు.

### గులాబీ జెండా ఎగిరాకే..

"బ్యారేజీ కట్టారు కానీ, కాల్వలు లేవు.. నీళ్లు పారవు. 2001లో గులాబీ జెండా ఎగిరే వరకు ఇదే పరిస్థితి ఉండేది. పాలమూరు జిల్లాను అప్పటి సీఎం చంద్రబాబు దత్తత తీసుకుని ఇష్టం వచ్చినట్లు పునాదిరాళ్లు వేసుకుంటూ పోయారే తప్ప.. నిర్మాణాలు చేసిందే లేదు. కర్ణాటక రాష్ట్రానికి రూ.13 కోట్ల పరిహారం ఇవ్వకపోవడంతో అప్పట్లో బాబును ప్రశ్నించాను. తీవ్రమైన విమర్శ లు చేస్తే.. కర్ణాటకకు పరిహారం చెల్లించి, జూరాల కట్టించాడు. అయితే 80 వేల ఎకరాలకు పారాల్సిన జూరాల 20 వేల ఎకరాలకు పడిపోయింది. తెలంగాణ వచ్చా క.. పాలమూరు పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులుగా మార్చాం. నెట్టెంపాడు, భీమా, కల్వకుర్తిని లైన్‌లోకి తెచ్చి 6.50 లక్షల ఎకరాల ఆయకట్టును అందుబాటులోకి తెచ్చాం. మిషన్ కాకతీయలో ప్రాధాన్యమిచ్చి మైనర్ ఇరిగేషన్ సామర్థ్యాలు పెంచాం. వాగులపై చెక్ డ్యామ్‌లు కట్టాం. వీటి ద్వారా మరో 1.50 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చింది. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తూనే.. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని తెరమీద కు తెచ్చాం. అన్ని అనుమతులు సాధించి ప్రక్రియ మొదలు పెట్టేలోపు ప్రభుత్వం మారింది" అని కేసీఆర్ అన్నారు.

### రెండేళ్లలో తట్టెడు మట్టి తీయలేదు..

రెండేళ్లుగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు తట్టెడు మట్టి తీయడం లేదని, పైసా పనిచేయడం లేదని కేసీఆర్ విమర్శించారు. దీని వెనుక ఎవరి ఒత్తిడి దాగి ఉందని ప్రశ్నించారు. చంద్రబాబు కుట్ర కారణంగానే పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు డీపీఆర్‌ను కేంద్రం వెనక్కు పంపిందని ఆరోపించారు. బీజేపీ మొదటి నుంచీ తెలంగాణకు శని అయిందని, కేంద్ర ప్రభుత్వానికి ఎంపీలు అవసరం కాబట్టి చంద్రబాబు మాటలు విని డీపీఆర్‌ను వాపస్ పంపింద న్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు లొల్లి చేయడంలేదని ప్రశ్నించారు. "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును ప్రజల మధ్య ఎండగడతాం. పాలమూరు, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో గ్రామగ్రామాన పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుడతాం. పోస్టర్ తయారు చేస్తున్నాం. రెండు మూడు రోజుల్లో విడుదల చేస్తాం. భారీ బహిరంగ సభలు నిర్వహించి, నేనే స్వయంగా హాజరవుతా" అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సర్వభ్రష్ట ప్రభుత్వమని విమర్శించారు. తమ హయాంలో మంచి పద్ధతిలో ప్రభుత్వాన్ని నడిపించామని, ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని, పట్టపగలే హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. నేరాల తీవ్రత 20 శాతం పెరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ 420 హామీలిచ్చిందని, అలవికాని హామీలిచ్చి..ప్రజలను రెచ్చగొట్టి మోసం చేశారని ఆయన ఆరోపించారు.

### ఫార్మాసిటీని అమ్మేసే ప్రయత్నం..

ఐడీపీఎల్‌ను నెహ్రూ హయాంలో పెట్టారని, దాని పుణ్యాన కొందరు సొంతంగా ఫార్మా పెట్టి విస్తరించారని కేసీఆర్ తెలిపారు. ఆ తర్వాత విస్తరించి హైదరాబాద్ ఫార్మా హబ్‌గా మారిందన్నారు. అయితే వాటి నుంచి వచ్చే రసాయనాలు, వ్యర్థాలతో అంతా కలుషితం చేస్తాయని ముచ్చర్లలో ఫార్మాసిటీ, యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించామని చెప్పారు. అందుకోసం 20 వేల ఎకరాల అవసరం కాగా.. 14 వేల ఎకరాలను సేకరించామ ని, కేంద్రం పర్యావరణ అనుమతులు సైతం మంజూరు చేసిందని అన్నారు. కానీ, ఇప్పుడు దాన్ని అమ్మేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఫ్యూచర్ సిటీ ఎవరికి కావాలి? వైబ్రెంట్ సిటీ నువ్వు చేసేదేంటి? అంటూ సీఎం రేవంత్‌రెడ్డినుద్దేశించి వ్యాఖ్యానించారు. అందరూ తలో చేయి వేస్తేనే హైదరాబాద్ ఇంత పెద్దసిటీ అయిందన్నారు. ఫార్మాసిటీ కోసం తీసుకున్న భూములను దాని ఏర్పాటు కోసమే వాడతామనే కండిషన్ ఉందని, హైకోర్టుకు కూడా ప్రభుత్వం అదే చెప్పిందని తెలిపారు. కానీ, అక్కడ అంబానీ కోసం 3వేల ఎకరాలు ఇస్తామంటున్నారని, ఇదెక్కడి దందా? అని ప్రశ్నించారు. ఈ రాష్ట్రాన్ని ఏం చేయదలుచుకున్నారని నిలదీశారు. కాంగ్రెస్ పాలసీలన్నీ గందరగోళంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వాలు బిజినెస్ మీట్లు పెట్టడం, ఎంవోయూ చేసుకోవడం సహజమని, కానీ.. హైప్ క్రియేట్ చేశారని తప్పుబట్టారు.

### కేసీఆర్ చచ్చిపోవాని తిడుతున్నరు..

రాష్ట్ర ప్రభుత్వాన్ని నడిపించడం చేతగాక, తనను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని, వాళ్ల నోటికి మొక్కాలని కేసీఆర్ అన్నారు. "కేసీఆర్ చచ్చిపోతే బాగుండునని తిడుతున్నారు. స్కూలు పిల్లల వద్దకు వెళ్లినా, యూనివర్సిటీకి వెళ్లినా, ఎక్కడ మీటింగ్ పెట్టినా.. నన్ను తిట్టడానికే ప్రాధాన్యమిస్తున్నారు. దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారు" అని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. తాను రంగంలోకి దిగానని, రేపటి నుంచి ప్రజాక్షేత్రంలో అందరికీ అందుబాటులో ఉంటానని తెలిపారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ గంగలో కలిసిపోయిందని, రాష్ట్రంలో భూముల ధరలు పడిపోయాయన్నారు. గతం లో డాంబర్ రోడ్డుకు ఆనుకొని రాష్ట్రంలో ఏ మూలన ఉన్నా ఎకరం రూ.50 లక్షలు పలికిందని, నాలుగెకరాలున్న రైతులు కోటీశ్వరులమని సంతోషపడ్డారని పేర్కొన్నారు. కానీ, ఇప్పుడు భూముల ధరలు పాతాళానికి పడిపోయాయని, ఒక్క ఎకరం కూడా అమ్ముడుపోయే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పాలకులు ప్రజలను వం చించి అందరినీ ఏడిపిస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే ఇబ్బంది పడాల్సి వస్తోందంటూ పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారన్నారు. రూ.2.90 లక్షల కోట్లు మాత్రమే గత ప్రభుత్వం అప్పులు చేసినట్లు కాగ్ చెప్పింది కదా? అని గుర్తు చేశారు. ఏది ఏమైనా పాలమూరు- రంగారెడ్డి విషయంలో రాజీ పడబోమని, ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వాన్ని నిద్రపోనీయమని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసమని అన్నారు.

### ఎంవోయూలకు ఆద్యుడు చంద్రబాబే

ఎంవోయూలకు ఆద్యుడు చంద్రబాబునాయుడని కేసీఆర్ అన్నారు. చంద్రబాబు లెక్కల ప్రకారం ఏపీకి రూ.20 లక్షల కోట్లు రావాలని, తొలుత వైజాగ్‌లో ఇటు వంటి సమ్మిట్‌లు పెటి.. ఎంవోయూ చేసుకున్నారని తెలి పారు. చివరికి ఆ ఎంవోయూలు చేసుకున్నవారు వైజాగ్‌లో వంటమనుషులని అన్నారు.

## బీఆర్ఎస్‌ను రాష్ట్ర ప్రజలు మరిచిపోయారు

➢ మొదటి పేజీ తరువాయి

అవినీతిని, ప్యూడలిజాన్ని రాష్ట్ర ప్రజలు చూశారని రాంచందర్‌రావు పేర్కొన్నారు. 'హేట్ స్పీచ్ చట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. ఇలాంటి చట్టాన్నే కర్ణాటకలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తోంది. బీజేపీ నాయకులను, కార్యకర్తలను వేధించడానికే హేట్ స్పీచ్ బిల్లు' అని రాంచందర్‌రావు మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని విమర్శించేవారిని కాపాడ్డానికి, హిందుత్వ గురించి మాట్లాడేవారిని వేధించడానికే ఈ బిల్లు అని ఆయన ఆరోపించారు. 'హిందూ దేవతల పట్ల హేళనగా మాట్లాడింది కాంగ్రెస్ కాదా? ముస్లింలే కాంగ్రెస్.. కాంగ్రెస్సే ముస్లింలు.. అని అన్నది మీరు కాదా?' అని కాంగ్రెసను రాంచందర్‌రావు నిలదీశారు. సనాతన ధర్మంపై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిందే కాంగ్రెస్ అని ఆయన ఆరోపించారు.

## మల్లిక స్పైన్ సెంటర్‌కు 3 జాతీయ అవార్డులు

➢ మొదటి పేజీ తరువాయి

ఎస్‌పీ మండల్ గోల్డ్ మెడల్-2025, ఐవోఏ గోల్డెన్ జూబ్లీ ఒరేషన్ అవార్డు-2025లు కైవసం చేసుకున్నారు. వెన్ను నొప్పితో బాధపడే వారిలో ఎవరికి ఎండోస్కోపిక్ స్పైన్ సర్జరీ సరైనది? అనే అంశంపై చేసిన వినూత్న పరిశోధనకు గాను ఆయనకు హెచ్‌కేటీ రజా గోల్డ్ మెడల్-2024 లభించింది. గువాహటీలోని సరుసజాయ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఐవోఏ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ఈ అవార్డు అందుకున్నారు. ఇన్నోవేటివ్, రేషనల్ ఆర్థోపెడిక్స్ విభాగంలో రోజువారీ జీవన శైలి కార్యకలాపాలు లంబార్ డిస్క్ ఆరోగ్యం, అరుగుదల, నడుము నొప్పిపై ఎలా ప్రభావం చూపుతాయో విశ్లేషించిన పరిశోధనకుగాను ఎస్‌పీ మండల్ గోల్డ్ మెడల్-2025 వరించింది. ఈ అవార్డును 2026లో అహ్మదాబాద్‌లో జరిగే వార్షిక సదస్సులో ప్రదానం చేయనున్నారు. సర్వైకల్ స్పాండిలైటిస్, తద్వారా వచ్చే నరాలపై ఒత్తిడి గురించి జరిపిన పరిశోధనకుగాను ఇండియన్ ఆర్థోపెడిక్ అసోసియేషన్‌లో అత్యున్నత గౌరవంగా భావించే గోల్డెన్ జూబ్లీ ఒరేషన్ అవార్డు-2025ను గెలుచుకున్నారు.

## అజాత శత్రువు వాజపేయి

➢ మొదటి పేజీ తరువాయి

వాటర్ వర్క్స్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వాజపేయి విగ్రహాన్ని ఆదివారం ఆయన మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విలువలకు పట్టంకట్టిన నాయకుడు వాజపేయి అన్నారు. నిష్కళంక చరిత్ర కలిగిన ఆయన పాలనను గుర్తు చేసేలా మోదీ మరింత సమర్థంగా పాలిస్తూ దేశాన్ని ప్రపంచంలో అగ్రభాగాన ఉంచుతున్నారని పేర్కొన్నారు.

## సమ్మక్క-సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

➢ మొదటి పేజీ తరువాయి

వస్తారు. 29న (గురువారం) సాయంత్రం 5గంటలకు సమ్మక్క చిలకల గుట్ట నుంచి గద్దెలకు బయల్దేరుతుంది. 30న (శుక్రవారం) భక్తులకు వనదేవతలు గద్దెలపై కొలువై సంపూర్ణదర్శనం ఇస్తారు. 31న (శనివారం) సాయంత్రం వనదేవతలు వనప్రవేశం చేస్తారు. దీంతో మహాజాతర ముగుస్తుందని వివరించారు. మహా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ములుగు కలెక్టర్ దివాకర పాల్గొన్నారు.

## నేడు నూతన సర్పంచ్ల ప్రమాణ స్వీకారం




కరీంనగర్ /చిగురుమామిడి /డిసెంబర్ 21 (అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు నేడు అధికారికంగా కొలువు దీరనున్నారు. మండల పరిధిలోని 17 గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సోమవారం ప్రమాణ స్వీకార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పంచాయతీ కార్యాలయాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. భవనాలకు రంగులు వేసి, ప్రత్యేకంగా అలంకరించారు.

# రోడ్డు మీద కాదు.. అసెంబ్లీలో చర్చిద్దాం రా!

➢ మొదటి పేజీ తరువాయి

దగ్గర పెట్టారు. పైపులు, కాంట్రాక్టుల్లో కమీషన్ల కోసం తెలంగాణ ప్రయోజనాలను అమ్మేశారు. పోతిరెడ్డిపాడు, ముచ్చుమర్రి, మల్యాల, రాయలసీమ ఎత్తిపోతల పథకాలను పొగిడిందే కేసీఆర్. ఏపీ జలదోపిడీకి దోహదం చేసిందే ఆయన. పదేళ్లలో రూ.2 లక్షల కోట్లు సాగునీటి రంగంపై ఖర్చు చేశామన్నారు. ఇందులో రూ.1.80 లక్షల కోట్ల బిల్లులు ఇచ్చామన్నారు. కానీ, కృష్ణా నదిపై ఉన్న భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డి, డిండి, ఎస్-ఎల్‌బీసీ, సీతారామసాగర్, కొడంగల్-నారాయణపేట ప్రాజెక్టుల్లో ఒక్కటైనా పూర్తిచేశారా? ప్రాజెక్టుల డబ్బులొచ్చే న ల్లా నీ ఇంట్లో ఇప్పుకున్నారు నగదంతా నీ ఇంటికి వచ్చింది. సంగెంబండ ప్రాజెక్టుకు అడ్డంగా ఉన్న బండను పగలగొట్టేందుకు కూడా డబ్బులివ్వలేదు. మేం వచ్చాక నిధులిచ్చాం. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకునాడు తాము 90 టీఎంసీల నీళ్లు అడిగితే.. ఇప్పుడు 45 టీఎంసీలకే ఒప్పుకున్నారని కేసీఆర్ ఆరోపించారు. ఆయన అసలు నికరజలాలు అడగ నే లేదు. కృష్ణా నది నికర జలాల్లో 36 శాతానికి ఒప్పుకోకుండా వాటా పెంచుకుని... అందులోనే ఆ నీటిని అడిగి ఉండొచ్చు కదా! కానీ, 45 టీఎంసీలు మైనర్ ఇరిగేషన్ కింద (నికర జలాలు) అడిగారు. మరో 45 టీఎంసీలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి నుంచి కృష్ణా నదికి పట్టిసీమ ద్వారా నీటిని తరలించినందుకు.. అందులో కూడా వాటాగా అని చూపించారు. దీనిపై పంచాయితీ ఉంది. దీన్ని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి ఆధ్వర్యంలో తెలంగాణ, ఏపీ సీఎంలు సభ్యులుగా ఉండే అపెక్స్ కౌన్సిల్‌లో పరిష్కరించుకోవాలి. కానీ, కేసీఆర్ దీనిపై ట్రైబ్యునల్‌లో కేసువేశారు. దీంతో అది వివాదంలో ఉంది. ఆ కేసు తేలాక కదా ఆ 45 టీఎంసీల నీటి వ్యవహారం తేలేది? అది తేలకుండా ఈ డీపీఆర్ ఏంటి? మెదడుందా? అంటూ కేసీఆర్ మొహంమీద కేంద్ర సంస్థలు ఆ డీపీఆర్‌ను తిప్పికొట్టాయి. కేసీఆర్ ఆ కేసుల పరిష్కారం కోసం పదేళ్లపాటు చేసిందేమీ లేదు. మేం ఫాంహౌంసలో పండుకోకుండా ఢిల్లీలో ఆ కేసుల సంగతి తేల్చేందుకు ప్రయత్నిస్తున్నాం. వరి పంట చేతికొచ్చే సమయంలో వడగళ్ల వానలా కేసీఆర్ ప్రసంగం ఉంది. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు కట్టొద్దని కేసు వేసిన హర్షవర్ధన్‌రెడ్డికే కేసీఆర్ అసెంబ్లీ టికెట్ ఇచ్చారు. ఇది నిజం కాదా?

### తండ్రీ, కొడుకులు ఆర్థిక ఉగ్రవాదులు

ఆర్థిక వ్యవస్థపై కేసీఆర్ అత్యాచారం చేశారు. కేసీఆర్, కేటీఆర్‌లు ఆర్థిక ఉగ్రవాదులు. గుల్లచేసి నడిబజార్లో నిలబెట్టేశారు. భూకంపం వచ్చాక మిగిలిన శిథిలాల పరిస్థితిలా తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చేసేశారు. మేం ఇవన్నీ ఒక్కోటి చక్కపెడుతున్నాం. రూ.26 వేల కోట్ల రుణాలను రీస్ట్రక్చర్ చేశాం. సంసారం చేసేవాడు ఎవరైనా 12 శాతం వడ్డీకి అప్పు తెస్తారా?.. కేసీఆర్ తెచ్చారు. మేం దాన్ని 7.1 శాతానికి తగ్గించాం. అప్పుల చెల్లింపు కాలాన్ని 15 ఏళ్ల నుంచి 35 ఏళ్లకు పెంచాం. దీంతో ఏటా రూ.4 వేల కోట్లు ఆదా అవుతుంది. మరో రూ.86 వేల కోట్ల రుణాలను కూడా రీస్ట్రక్చరింగ్ చేయాలని కేంద్రాన్ని అడుగుతున్నాం. కేసీఆర్ తెచ్చిన అప్పులను తీర్చేందుకే కొత్త అప్పులు చేయాల్సి వస్తోంది.

### కొడుకేమో కుర్చీ.. అల్లుడేమో చావు కోరుతున్నారు

నేను కేసీఆర్ చావును కోరుకుంటున్నానని అంటున్నారు. కానీ, ఆయన కాలు విరిగితే పరామర్శించి, మంచి వైద్యం అందించాలని కోరింది నేనే. ఆయన ఆరోగ్యంగా ఉండాలని.. అసెంబ్లీలో చర్చలకు రావాలని కోరుకుంటున్నాం. కానీ కొడుకేమో ఆయన కుర్చీ కోరుకుంటున్నాడు. హరీశ్‌రావు ఆయన చావు కోరుకుంటున్నాడు. కేసీఆర్ ఉన్నంతవరకు నేను ఆయన బాటలోనే అని ఇటీవల హరీశ్‌రావు అన్నారు. ఎవరికైనా దానర్థం ఏంటో తెలుసు. కేసీఆర్ పోతే కేటీఆర్‌ను ఒక్క తన్ను తన్ని పార్టీని హరీశ్ లాక్కోవాలని చూస్తున్నారు. ఆయన ఇతర పార్టీల్లోకి వెళ్లరు. ఎందుకంటే బీఆర్ఎస్ పార్టీ బ్యాంకు నిల్వ రూ.1,500 కోట్లు, పార్టీ ఆస్తులు రూ.3,500 కోట్లు ఉన్నాయి. కనిపించని వజ్ర వైఢూర్యాల సంగతి తెలీదు. కేసీఆర్ తర్వాత పార్టీని లాక్కుంటే ఆ ఆస్తి అంతా ఆయనదే. కేసీఆర్‌కు ఆ పార్టీ ఎమ్మెల్యేలతో కానీ, బయటివారితో కానీ ఎలాంటి ప్రమాదం లేదు. ప్రమాదమంతా కుటుంబంతోనే. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే... తానే సీఎం అయిపోతున్నా అని కేటీఆర్ కొత్త బట్టలు కుట్టించుకున్నాడు. కానీ.. కేసీఆర్ ఆ పదవి ఇవ్వడని నేనప్పుడే చెప్పా. ఇప్పుడు కేటీఆర్ ఐరన్ లెగ్. ఒక్క ఎన్నికల్లోనూ గెలవలేదు. హరీశ్‌రావును పార్టీ అధ్యక్షుడిని చేయాలి అన్నవాదన పార్టీలో ప్రబలింది. అందుకే కేసీఆర్ మళ్లీ బయటికి వచ్చారు. ఆయన వ్యాఖ్యలపై మొరిగేందుకే నేను మీడియాతో ఇష్టాగోష్టి పెట్టానని అన్నారు. ఆయన వాడింది ఏం భాష? ఆయన వయసుకు తగిందేనా? ఆయన తమలపాకుతో కొడితే నేను తలుపు చెక్కతో దంచుతా. కానీ, అల్లుడు, కొడుకు ఆయన్ని చావు అంచులకు తెస్తున్నారని సానుభూతితోనే నేను ఉన్నా.

### మా పాలనలోనే అధిక వినియోగం

గత 11 ఏళ్లలో తెలంగాణ అత్యధికంగా కృష్ణా జలాలను వాడుకున్నది మా ప్రభుత్వం వచ్చాకే. 299 టీఎంసీలకే కేసీఆర్ ఒప్పుకున్నా... కనీసం ఆ నీళ్లను కూడా ఏ ఒక్క ఏడాదీ వాడుకోలేదు. మేం వచ్చాక అత్యధికంగా ఈ ఏడాది 286 టీఎంసీల నీటిని వాడుకున్నాం. అంతేకాదు.. మా హయాంలోనే వరిపంటలో సాగులో తెలంగాణ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. కూలేశ్వరం (కాళేశ్వరం ఎత్తిపోతల పథకం) లేకున్నా నెంబర్‌వన్‌గా నిలిచాం.

### కేసీఆర్ సభలు పెట్టే చోట..ఈ వీడియో ప్రదర్శిస్తాం

ఏపీలోని ప్రాజెక్టులను సమర్థిస్తూ కేసీఆర్ మాట్లాడిన వీడియోలను సీఎం రేవంత్‌రెడ్డి తన ఫోన్‌లో చూపించారు. 'తెలంగాణ భూభాగం అత్యంత ఎత్తులో ఉంది. ఏపీలో సమతలంగా ఉంది. నదీ నీటిని ఎత్తిపోయడమంటే భారీ ఖర్చు. ఇచ్ఛాపురం నుంచి శ్రీకాళహస్తి వరకు బరాజ్‌లు కట్టుకోవాలని చంద్రబాబుకు చెప్పాను. దుమ్ముగూడెం దాటాక ఇక మేం ఒక్కచుక్క నీటిని తీసుకోలేం. ఏం వాడుకున్నా ఏపీ సోదరులే వాడుకోవాలి. కాబట్టి నాయుడుపేట - కాళహస్తి వరకు నీళ్లు తీసుకెళ్లాలని చంద్రబాబుకు చెప్పా. నేను చెప్పాకే చంద్రబాబు ఆ ప్రాజెక్టు మీద వ్యాప్కోసకు ప్రతిపాదన సిద్ధం చేయాలని ఇచ్చారు. ఏపీలో చంద్రబాబు పట్టిసీమ కట్టారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో మోడర్న్ కబడ్డీ జిల్లా స్థాయి సెలెక్షన్స్ విజయవంతం




రాజన్న సిరిసిల్ల (అక్షరం న్యూస్): డిసెంబర్ -21

రాజన్న సిరిసిల్ల జిల్లా మోడర్న్ కబడ్డీ జిల్లా స్థాయి సెలెక్షన్స్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోడర్న్ కబడ్డీ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు నాంపల్లి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా హనుమాజీపేట గ్రామ సర్పంచ్ జంకె మధు, వార్డు మెంబర్ కార్తీక్, జంకె లావణ్య, మల్లేశం హాజరై క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా కబడ్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి తడకల సురేష్, కార్యవర్గ సభ్యులు విక్కుర్తి అంజయ్య, సందేల నరేష్, చిలుక ప్రభాకర్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. జిల్లా స్థాయి సెలెక్షన్స్ సందర్భంగా హనుమాజీపేట గ్రామ సర్పంచ్ జంకె మధు గారి అమ్మగారి జ్ఞాపకార్థంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు రూ.10,000/- విలువ గల జెర్సీలను అందజేశారు. ఈ జిల్లా స్థాయి సెలెక్షన్స్‌లో ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 26 నుండి ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి మోడర్న్ కబడ్డీ క్రీడా పోటీలలో పాల్గొంటారని జిల్లా ప్రధాన కార్యదర్శి తడకల సురేష్ తెలిపారు.

## యూరియా యాప్ బుకింగ్ వద్దు సోసైటి మరియు డీలర్ల ద్వారా యూరియా సరఫరా చేయాలి

- **తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము.**



కరీంనగర్/ఇల్లందకుంట/డిసెంబర్ 21/అక్షరం న్యూస్: రబీ సీజన్ లో డిసెంబర్ 20 తేదీ నుంచి స్మార్ట్ ఫోన్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు యూరియా సరఫరా చేయాలనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచన రైతాంగానికి ఎలాంటి ఉపయోగం లేదని ప్రభుత్వం తక్షణమే ఈఆలోచనను ఉపసంహరించు కోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాము డిమాండ్ చేశారు. ఆదివారం రోజు మండల కేంద్రంలో రాము మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందికరంగా యూరియా బుకింగ్ యాప్ వెంటనే రద్దు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ యాప్ ద్వారా చదువు రాని రైతులు, స్మార్ట్ ఫోన్లు ఉపయోగించే అవగాహన లేని రైతులు యూరియా పోందడం కష్టం అవుతుంది అని అన్నారు. పంటలకు యూరియా అవసరమైన అప్పుడు రైతులు స్మార్ట్ ఫోన్లు ద్వారా యూరియా బుక్ చేస్తే వారం, పది రోజుల తర్వాత సరఫరా అయి పంటలు దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. గతం లో లాగా సోసైటి లు, డీలర్లు ద్వారా యూరియా సరఫరా చేయాలని కోరారు, రైతు ప్రభుత్వమని చెప్పుకునే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ యాప్ ద్వారా రైతాంగాన్ని విస్మరించడానికి దీనిని తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. పాత పద్ధతిలో యూరియా సరఫరా చేయాలని కోరారు. లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాన్ని ఉధృతంచేస్తామని హెచ్చరించారు.

## లోక్ అదాలత్‌లతో సమ న్యాయం

- **జడ్జి దుర్గం గణేష్**




సుల్తానాబాద్ ,(పెద్దపల్లి జిల్లా), డిసెంబర్ 2, అక్షరం న్యూస్.

లోక్ అదాలత్ లతో ఇరు వర్గాలకు సమ న్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణలో ఆదివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్ లలో ఇరు పక్షాల అంగీకారంతో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పలు క్రిమినల్ కేసులు, కుటుంబ వివాదాలు, భూమి తగాదాలు, చెక్ బౌన్స్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి దాదాపు 300 కేసులు పరిష్కరించారని కోర్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య,, ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు మాదూరి ఆంజనేయులు, న్యాయవాదులు గూడెపు దివాకర్ రావు, ఆవుల లక్ష్మీరాజం, పడాల శ్రీరాములు, వొడ్నాల రవీందర్, జోగుల రమేష్ , ఆవుల శివకృష్ణ, సామల రాజేంద్ర ప్రసాద్, రుద్రారపు నర్సయ్య, వేముల స్నేహ, మదూరి పృథ్వీ, రాహుల్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా కూల్చివేసిన
# కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోవాలి...

- **కూల్చివేతల దౌర్జన్యానికి వ్యతిరేకంగా ప్రజలు చైతన్యవంతులు కావాలి...**
- **బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్...**



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పట్టణంలో అభివృద్ధి పేరుతో జరుగుతున్న అక్రమ కూల్చివేతలు ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయని, ఈ దౌర్జన్య పాలనకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని రామగుండం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. అక్రమంగా కూల్చివేతలకు పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధితులను బెదిరింపులకు గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. రామగుండంలో కూల్చివేతల సందర్భంగా బాధితులను భయపెట్టి, ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడిన ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని సంధ్యారాణి పేర్కొన్నారు. అసలు ఎవరి ఆదేశాలతో బాధితులకు ఫోన్‌లో మాట్లాడించారో, ఆ ఫోన్‌లో మాట్లాడిన అజ్ఞాత వ్యక్తి ఎవరో, కూల్చివేయమని చెప్పిన నాయకుడికి ఎవరు అధికారం ఇచ్చారో కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే బహిరంగంగా వెల్లడించాలని ఆమె సవాల్ విసిరారు. అధికార దుర్వినియోగంతో ప్రజల ఆస్తులను నాశనం చేస్తూ, ప్రశ్నించే గొంతులను అణిచివేసే ప్రయత్నాలు సాగుతున్నాయని ఆమె ఆరోపించారు. రామగుండంలో చేతకాని పాలన కొనసాగుతోందని, కూల్చివేతల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీయిజానికి పాల్పడుతున్నారని సంధ్యారాణి మండిపడ్డారు. నిబంధనలు, చట్టాలు పక్కనపెట్టి రాజకీయ అహంకారంతో కూల్చివేతలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆమె వ్యాఖ్యానించారు. బాధితులకు ముందస్తు నోటీసులు, ప్రత్యామ్నాయాలు లేకుండా కూల్చివేతలు చేయడం అమానుషమని అన్నారు. అక్రమంగా కూల్చివేతలకు గురైన సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం జరగాలని సంధ్యారాణి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి బీజేపీ పార్టీ తరఫున పూర్తిస్థాయి అండగా నిలుస్తామని, న్యాయం జరగకపోతే ఆందోళన కార్యక్రమాలకు కూడా సిద్ధమవుతామని ఆమె హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం బిజెపి పార్టీ తరఫున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రామగుండంలో జరుగుతున్న కూల్చివేతల పరిణామాలను ప్రజలు గమనించాలని, దౌర్జన్య పాలనకు వ్యతిరేకంగా చైతన్యవంతం కావాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు. అక్రమ విధానాలను అడ్డుకుని చట్టబద్ధ పాలనను నిలబెట్టేందుకు ప్రజలు ఒక్కటై నిలవాలని ఆమె కోరారు. ప్రజల ఆస్తులు, జీవనాధారాలను కాపాడే వరకూ బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# అడుగు పడని అభివృద్ధి...!

- **ఎక్కడి సమస్యలు అక్కడే..!**


రాజన్న సిరిసిల్ల (అక్షరం న్యూస్) డిసెంబర్ - 21



నిరంకుశ పాలన, కుటుంబ పాలన, స్వార్థ రాజకీయ పాలన నుండి విముక్తి పొందాలని ఎదురుచూసిన రాష్ట్ర ప్రజలకు అనుకున్నట్లుగానే కేసీఆర్ ప్రభుత్వం పడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని నమ్మే ప్రజలకు నాయకులకు ఎన్నికల ఫలితం సంతోషాన్నిచ్చింది. కానీ ఆ సంతోషం చెప్పుకోవడానికే కానీ మనం అనుభవించడానికి కాదని అనుమానాలకు తావిస్తోంది... సీఎంగా రేవంత్ రెడ్డి డిసెంబర్ 7వ తేదీ ప్రమాణ స్వీకారం చేసిన రోజు సంతోషం ఆనందం వ్యక్తం చేసిన వారందరూ కూడా ఏదో జరుగుతుంది. మనకి ఏదో న్యాయం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆశపడ్డారు....పడుతున్నారు. కనీసం గత పాలకుల అవినీతి బయటపెట్టి వారి గుట్టును బట్టబయలు చేసి తిరిగి రాజకీయాల చేయకుండా చేస్తాడని, చేయాలని ఆశించారు. కానీ నేడు ప్రజలు అందరూ నిరుత్సాహంలో ఉన్నారనడానికి సందేహం లేదు. కారణం ..ఇప్పటివరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదు. ఆరు గ్యారంటీలు అనగానే మురిసిపోయిన ప్రజలు తమ సమస్యలను కూడా మర్చిపోయారు. కానీ ఆ 6 గ్యారంటీలు అమలు చేస్తారా.. అనేది కొందరికి అనుమానం వ్యక్తమవుతుంది. రాష్ట్రం అప్పులు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు తీరుస్తుందా ...!సమస్యలను తీరుస్తుందా...!. అనేది సామాన్యుడి మదిలో మెదిలే ప్రశ్న... రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ,మంచినీటి సరఫరా ఆగిపోవడం, వస్త్ర పరిశ్రమ సంక్షోభం, రియల్ ఎస్టేట్ పూర్తిగా స్తంభించడం.. వాణిజ్య వ్యాపారాలు వాణిజ్య వ్యాపారాలు పూర్తిగా అడుగంటి పోవడం... వంటి సమస్యలు ప్రజలను ఆలోచింపజేస్తుంది. మళ్లీ బిఆర్ఎస్ గెలిస్తే ఇలా ఉండకపోయేదని, వస్త్ర వ్యాపార, రియల్ ఎస్టేట్ వ్యాపారులు అభిప్రాయ పడుతున్నారనేది సందేహం లేదు. ఇప్పటివరకు అధికార పార్టీ మంత్రులు ఇటువైపు చూడకపోవడం, సమస్య వచ్చింది తెచ్చింది బిఆర్ఎస్ పార్టీ అని అంటున్నారే ...తప్ప సమస్యను ఎలా ముగించాలో.. పరిష్కరించాలో మాత్రం చెప్పడం లేదు. ప్రెస్ మీట్ లు పెట్టడం సమస్యలు గతంలో జరిగాయని అవినీతి జరిగిందని వాటిని బట్టబయలు చేస్తామని చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారే ..తప్ప ఇంతవరకు జరిగిన అన్యాయాన్ని బయట పెట్టలేదు. బిఆర్ఎస్ నాయకులు వారి పని వారు, కాంగ్రెస్ వాళ్ళు వారి పని వాళ్లు చేసుకుంటున్నారు. మధ్యలో ప్రజల్ని మాత్రం తప్పుదోవ పట్టిస్తూ రాజకీయాలకు వాడుకుంటున్నారు. ఇది నిజం...ప్రజలు ఓటర్లు నమ్మాల్సిన నిజం.... మనకు కావలసింది రాజకీయాలు కాదు, ..వారి అవినీతి కాదు, మనకు సరైన సక్రమంగా పాలన సాగిస్తున్నారా అనేది కావాలి..నాయకుల... జయంతి, వర్ధంతి వేడుకలు జరుపుకుంటూ ఫోటోలు దిగుతూ తమకు పార్టీలో ఏదైనా పదవి దక్కుతుందని మాత్రమే రోడ్డుపైకి వస్తున్నారు రాజకీయ నాయకులు.. ఏ ఒక్కరికి మాత్రం ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన మాత్రం లేదు అనేది ప్రజలు గమనిస్తున్నారు. అక్రమ, అవినీతి వ్యాపారాలు సాగిస్తూ అధికారాన్ని అడ్డుపెట్టుకొని కాలం గడుపుతున్నారు. గతంలో జరిగిన అవినీతి ఇప్పుడు జరగదు అని గ్యారెంటీ ఏమిటి..? అని సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా అవినీతి ప్రభుత్వం పోయిందనుకున్న ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశిస్తున్నారు. దీనిని నాయకులు గమనించి సరైన పాలన పారదర్శకత చూపుతారని పేద ప్రజలకు న్యాయం చేస్తారని అనుకుంటున్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు

- **3.07 కోట్ల మంజూరుతో - విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం**



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ డిసెంబర్ 21/ అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలం పెద్ద గౌరారం గ్రామ ప్రజల దీర్ఘకాలిక విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది ఎమ్మెల్యే మదన్ మోహన్ నిరంతర కృషి ఫలితంగా పెద్ద గౌ రారం గ్రామంలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటుకు రూ3 కోట్ల7 లక్షల11 వే ల నిధులు మంజూరు అయ్యాయిగ్రామ ప్ర జల సమస్యను తన సమస్యగా భావించి ప్రభుత్వ స్థాయిలోప్రత్యేక చొరవతీసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రయత్నాలతో ఈకీలక మౌలిక సదుపాయం సాధ్యమైంది. ఈసబ్ స్టేషన్ ద్వారావ్యవసాయానికి గృహ వినియోగానికి పరిశ్రమలకు నాణ్యమైన వి ద్యుత అందనుందిఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఆనందోత్సాహాలు వ్యక్తం చేస్తూ ఎ మ్మెల్యే మదన్ మోహన్ కు హృదయపూ ర్వక ధన్యవాదాలు తెలిపారుగ్రామ అభి వృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడి గా మదన్ మోహన్ పై విశ్వాసం వ్యక్తం చే శారు

## ఎన్కెపి 1 నేషనల్ కౌన్సిల్ మెంబర్గా ఏకగ్రీవంగా ఎన్నికైన కందికొండ శ్రీనివాస్..

- **నేషనల్ కౌన్సిల్ మెంబర్గా కందికొండ శ్రీనివాస్ పలువురి అభినందనలు ..**



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ నేలకొండపల్లి /డిసెంబర్ 21 (అక్షరం న్యూస్)

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ గా నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కం ఫోటోగ్రాఫర్ కందికొండ శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత శనివారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాలుగో మహాసభలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కందికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్గా బాధ్యతలు అప్పగించిన జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. యూనియన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్గా రానున్న కాలంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తన వంతు బాధ్యతగా కృషి చేస్తానని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో యూనియన్ బలోపేతానికి అవసరమైన కార్యాచరణను రూపొందిస్తామని జర్నలిస్టులందరినీ ఐక్యం చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కందికొండ శ్రీనివాస్ నేషనల్ కౌన్సిల్ మెంబర్గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల నేలకొండపల్లి మండలంలోని వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాకు చెందిన జర్నలిస్టు సోదరులు అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు దేగల వెంకటేశ్వరరావు, జక్కంపూడి కృష్ణ, అంజయ్య, బైరం ప్రసాదరావు, మారేపల్లి రామదాసు, మైస శ్రీనివాసరావు, సంజయ్ ఆదాం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.

# కొత్త సర్పంచ్‌లకు సమస్యల మాల..







- **నేడు నూతన సర్పంచ్ల ప్రమాణ స్వీకారోత్సవం హంగు ఆర్భాటాలకు పోయి అభివృద్ధి చేస్తారో మనకెందుకులే అని వదిలేస్తారో!**

ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 21(అక్షరం న్యూస్)

తాజాగా జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఓదెల మండలంలోని గ్రామాల్లో గెలిచిన నూతన సర్పంచులకు బాధ్యతలతో పాటు సమస్యల సవాళ్లు ఎదురవుతున్నాయి. గత రెండేళ్లుగా సర్పంచ్ ఎవరు లేకపోవడంతో గ్రామాల్లో అనేక సమస్యలు పేరుకుపోయాయి కొన్ని గ్రామాలలో అయితే గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి కొన్ని గ్రామాలలో అయితే ట్రాక్టర్లకు డీజిల్ పోయలేని పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా గ్రామాలలో విపరీతమైనటువంటి సమస్యలు కొత్త సర్పంచ్లకు సవాల్ గా మారాయా! ఇప్పుడు కొత్తగా ఎన్నికైన సర్పంచుల రాకతో ఆ సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఆయా గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో సైడ్ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది.. ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచి, ప్రజలు ఇబ్బందులుఎదుర్కొంటున్న పరిస్థితి తెలిసింది కొన్ని గ్రామాలలో అయితే పైప్ లైన్ లీకేజీలతో దారులని బురదమయం అయ్యాయి

రెండేళ్ల నుంచి గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు

" కొత్త సర్పంచ్ లు పరిష్కరిస్తారని ఆశిస్తున్న ప్రజలు

సవాళ్ల నడుమ ప్రమాణ స్వీకారానికి సన్నద్ధం అవుతున్న సర్పంచులు పడుతున్నారు. మరోవైపు రోడ్లపై చెత్త పేరుకుపోయినా తొలగించేందుకు సిబ్బంది సహకారం అందకపోవ డంతో పారిశుద్ధ్య సమస్య తీవ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో కొత్త సర్పంచులు పరిశుభ్రతపై అత్యవసర చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. గ్రామ సుందరీకరణలో భాగంగా ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే పలు గ్రామాల్లో కోతుల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండటంతో వాటిని తరిమివేయడానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో వీధి కుక్కలు అనేక వింత రోగాలతో ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన ఆ సమస్య పరిష్కరించకపోవడం అదేవిధంగా ప్రజలకు విపరీతమైనటువంటి ఇబ్బందులకు గురి చేస్తున్న సంగతి తెలిసిందే కుక్కలకు వింత రోగం చౌకి విపరీతమైనటువంటి రక్తాలు కారుతూ మనుషులపై దాడి చేస్తున్నాయని పలు ఆరోపణలు ఉన్నాయి అదేవిధంగా రోడ్లకు ఇరు -వైపులా పెరిగిన చెట్లు, పొదలను తొలగించి రహదారు లను శుభ్రపరచాలన్న అభ్యర్థనలూ వినిపిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఇచ్చిన అభివృద్ధి హామీలను అమలు చేయాలన్న అంశంపైనా ఆయా గ్రామస్తులు దృష్టి సారిస్తున్నారు. గ్రామాల్లో పేరుకుపోయిన సమస్య లకు కొత్త సర్పంచ్ లు పరిష్కారం చూపుతూ అభివృ ద్ధికి బాటలు వేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. ఈ సవాళ్ల న్నింటిని ఎదుర్కొంటూ గ్రామాభివృద్ధికి ముందడుగు వేయనున్న సర్పంచులకు గ్రామ ప్రజలు సమస్యలతోస్వాగతం పలికేందుకు సిద్ధంగా ఉన్నారు దీన్ని అధిగమించి సర్పంచులు ఏ మేర గ్రామ అభివృద్ధికి తోడ్పడతారు చూడాలి!





## యూనివర్సిటీ ఛాంపియన్స్ అథ్లెట్లను అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 1( అక్షరం న్యూస్)

వరంగల్‌లో ఈ నెల 19, 20 తేదీల్లో జరిగిన కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో పాలవంచకు చెందిన తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ ఉమెన్స్ కాలేజ్‌కు చెందిన అథ్లెట్లు విశేష ప్రతిభ కనబర్చారు. వివిధ విభాగాలలో పోటీపడి మొత్తం 35 పాయింట్లు సాధించి,19 పతకాలు గెలుపొందారని, ఇందులో 7 బంగారు పతకాలు 1 రజిత పతకం 11 కంస్య పతకాలు తు యూనివర్సిటీలో ఒవరాల్ ఛాంపియన్‌షిప్ ట్కైటిల్‌ను అందిపుచ్చుకోవడం గమనార్హం.ఈ విజయాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా పాలవంచ శ్రీనివాస కాలనీ లోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్‌లో శిక్షణ పొందుతున్న అథ్లెట్లను ప్రత్యేకంగా కలుసుకొని, వారి హార్డ్‌వర్క్, క్రమశిక్షణను కొనియాడారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్‌లో అందుబాటులో ఉన్న సదుపాయాలను అథ్లెట్లు మరింతగా వినియోగించుకోవాలి, అంతర్జాతీయ స్థాయిలో మీ ప్రతిభను నిరూపించాలి" అని ప్రోత్సహించారు.అలాగే విద్యను నిర్లక్ష్యం చేయకుండా అకాడమిక్స్‌లో రాణించి, క్రీడా సర్టిఫికెట్లను ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగ అవకాశాలకు వినియోగించుకోవాలని సూచించారు. "క్రీడలు మీలో ఆత్మవిశ్వాసం, నాయకత్వం, ఒత్తిడి నిర్వహణ, నిర్ణయ సామర్థ్యాన్ని పెంచుతాయి%ొ% ఇవి జీవిత విజయానికి పునాది అవుతాయి" అని కలెక్టర్ మాట్లాడారు.ఈ సందర్భంగా అథ్లెటిక్ కోచ్ పి. నాగేంద్రబాబుకు సన్మానం జరిగింది. జిల్లాలో ట్రాక్ అండ్ ఫీల్డ్ అభివృద్ధి కోసం జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ చేస్తున్న సేవలను జిల్లా కలెక్టర్ ప్రశంసించారు.స్థానికంగా అందుబాటులో ఉన్న అథ్లెటిక్ కోచింగ్ సెంటర్ వల్ల గ్రామీణ, ఆదివాసి నేపథ్యంలోని విద్యార్థినులు రాష్ట్ర, జాతీయ స్థాయులకు వెళ్లే అవకాశం పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి ఎం. పరంధామరెడ్డి, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ కె. మహీధర్, ఎస్‌జీఫ్ సెక్రటరీ నరేష్, కాలేజ్ ప్రిన్సిపల్ అనురాధ, తదితరులు పాల్గున్నారు.

# ప్రతి ఇల్లు ఒక గ్రంథాలయం కావాలి..

- డాక్టర్ కాపా మురళీకృష్ణ
- ఘనంగా మాదినేని సునీత జన్మదిన వేడుకలు..




ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 21 వైరా (అక్షరం న్యూస్)

సమాజంలో మార్పు తీసుకురావడానికి పుస్తక పఠనం ఒక శక్తివంతమైన ఆయుధమ ని ప్రతి ఇల్లు ఒక గ్రంథాలయంగా మారాలని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ ఆకాంక్షించారు.వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ మహిళ కోఆర్డినేటర్ శ్రీమతి మాదినేని సునీత జన్మదిన వేడుకలు ఆదివారం వైరాలో ఘనంగా శాఖ గ్రంథాలయంలో నిర్వహించారు.పుట్టినరోజు సందర్భంగా వరసిద్ధి వినాయక మందిరంలో గోవులకు తౌడును 12 వార్డులో ఉన్న అంగనవాడి కేంద్రంలో పిల్లలకి ఆట వస్తువులను శాఖ గ్రంథాలయంలో కాంపిటేటివ్ ఎగ్జామ్స్ ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని విద్యార్థులకు రీడింగ్ ప్యాడ్స్ ను ఈ సందర్భంగా అందించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత అధునాతన సాంకేతికత సోషల్ మీడియా యుగంలో ప్రస్తుత విద్య వ్యవస్థ కేవలం మార్కులు ర్యాంకులు చుట్టూనే తిరుగుతుందని ఇది మనిషిని సంస్కరించలేక పోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాటితరం ఆలోచన విధానం విలువలు నేడు కల్తీ కేవలం ఉద్యోగం సంపాదన ధోరణిలో పడి మానవ జన్మ సార్థకతను మరిచిపోతున్నారని మురళీకృష్ణ తెలిపారు. మరల పాతకాలపు సంస్కారం మళ్లీ రావాలంటే గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు పుస్తకాలు చదవవలసిన వలసిన అవసరం ఉందని పేర్కొన్నారు.సోషల్ మీడియాలో ఇచ్చే సంతృప్తి తాత్కాలికమైనదని పుస్తకాల ద్వారా లభించే జ్ఞానం మాత్రమే శాశ్వతం అని పేర్కొన్నారు. మాదినేనిసునీత తమ పుట్టినరోజున వివిధ సేవా కార్యక్రమాలు చేయటం సమాజానికి ఉపయోగపడే విధంగా గ్రంథాలయానికి చదువుకు అవసరమైన రీడింగ్ ప్యాడ్స్ ను విరాళంగా అందించిన సేవా కార్యక్రమం ఎంతో అభినందనీయమని ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించి జ్ఞాన వికాసానికి బలమైన పునాదిని వేస్తాయని మీ సేవా భావం సామజిక బాధ్యత మరెందరుకు ఆదర్శంగా నిలవాలని మీ జీవితం ఎల్లప్పుడూ ఆరోగ్యం ఆనందం విజయాలతో నిండిపోవాలని తెలిపారు అనంతరం కేక్ కటింగ్ చేసి సభ్యులందరు సునీతకు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు అనంతరం సునీత మాట్లాడుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీని వాసరావు లయన్స్ క్లబ్ సభ్యు లు గజ్జల కృష్ణమూర్తి నూకల ప్రసాదరావు నూకల శ్రీనివాస రావు కొల్లా రాంబాబు మాది నేని దుర్గాప్రసాద్ రంగా సత్య నారాయణ నల్లమోతు లక్ష్మీ నారాయణ మాదినేని లక్ష్మణ రావు పుప్పాల అనంత రామయ్య సరిపుడి రాము గ్రంథ పాలకులు రోహిత్ తదితరులు పాల్గొన్నారు.




## జి రామ్ జి బిల్ ను ఉపసంహరించుకోవాలి ...

- బిజెపి వక్రబుద్ధిని ప్రజల గమనిస్తున్నారు ....
- సుజాతనగర్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా ...
- ముఖ్య అతిథి గా పాల్గొన్న టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం / సుజాతనగర్ / డిసెంబర్ 21 / అక్షరం న్యూస్ –

సుజాతనగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పార్టీ మండల అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా జి రామ్ జి బిల్లును ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపయోగపడే విధంగా ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని , కానీ నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథక స్వరూపాన్ని మార్చి కేంద్రం ప్రభుత్వం జి రామ్ జి బిల్లు ప్రవేశపెడుతుందని దీనిని ఉపసహరించుకోవాలని , పథకంలో అనేక మార్పులు చేసి పథకాన్ని నిర్వీరియం చేయడానికి కుట్ర పన్నుతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు . ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ మాజీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు , మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు ,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లింగం.పిచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు నర్రా అజయ్,వజ్జా శ్రీను,రాందాస్ ,నాగేశ్వరావు, యువజన కాంగ్రెస్ నాయకులు అబీద్,కోటేష్, గ్రామ సర్పంచ్ లు కిన్నెర.వెంకన్న, వజ్జారామారావు, శ్రీకాంత్,నాగమణి, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు .

# జాతీయ లోక్ అదాలత్ విజయవంతం ..

- జిల్లా వ్యాప్తంగా 7233 కేసులు పరిష్కారం ..
- జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో 11 బెంచీలు ఏర్పాటు.
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ..



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 21/ అక్షరం లీగల్ న్యూస్ - జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్య స్పందన వచ్చిందని ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 7233 కేసులు పరిష్కారం అయ్యాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అన్నారు. ఈ సందర్భంగ కక్షిదారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టులో 11 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ సారి జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్య స్పందన లభించిందని తెలిపారు. రాజీమార్గంలో కేసుల పరిష్కారంకోసం కక్షిదారులు పెద్ద ఎత్తున ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇందుకు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు యంత్రాంగం చేసిన కృషిని కొనియాడారు. వివాదాన్ని సామరస్యంతో పరిష్కరించుకున్న కక్షిదారులకు ఆవార్డు అందజేసి అభినందించారు. రాజీమార్గమే రాజమార్గం అని.. చిన్న తగాదాలను లోక్ అదాలత్ లో పరిష్కరించుకుని స్నేహ పూర్వక వాతావరణంలో ఉండాలని కక్షిదారులకు సూచించారు.రాజీ మార్గమే రాజమార్గమని కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశం కల్పిస్తోందని తెలిపారు. ఈ సందర్బంగ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ కేసు పరిష్కారమై అవార్డు పాస్ చేస్తే అది అంతిమ తీర్పు అవుతుందన్నారు. కక్షిదారులకు పులిహోర మంచినీటి సదుపాయమును ఎస్బిఐ వారి సౌజన్యంతో కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ కె. కిరణ్ కుమార్ మెజిస్ట్రేట్ లు సుచరిత, రవికుమార్, వినయ్ కుమార్, మెండు రాజమల్లు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి,బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జె. గోపికృష్ణ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు ఆర్. రామారావు, ఎస్బిఐ బ్యాంక్ అధికారులు, పోలీసు అధికారులు కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ లోక్ అదాలత్ ద్వారా 3054 కేసులు పరిస్కారం...





- **పోలీస్ కమిషనర్**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 21(అక్షరం న్యూస్)
జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు
విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 3054 కేసులు పరిష్కారమయ్యాయని, 63 సైబర్ క్రైమ్ కేసుల్లో 35 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.
లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం
ఉండి పరిష్కరించిన 3054 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు -478, ఈ పెట్టి కేసులు -947, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు - 1629, సైబర్ కేసులు -63 పరిష్కరించడం ద్వారా 35,11,026/- రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.





# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 21 (అక్షరం న్యూస్)
ఆత్మీయ సమ్మేళనాలతో అనుబంధ బాంధవ్యాలతోపాటు మానసిక ఆరోగ్యం పెరుగుతుందని పూర్వ విద్యార్థి మెదక్ జిల్లా డీఎంహెచ్ఓ శ్రీరాములు పేర్కొన్నారు..
ఆదివారం ఖమ్మం పట్టణంలోని పి ఆర్ టి యు భవనంలో 1983..84 బ్యాచ్ టిటిసి పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు... 20 సంవత్సరాల ప్రాయంలో టిటిసి కోర్సు పూర్తి చేసి నాలుగు దశాబ్దాల అనంతరంతిరిగి ఆత్మీయ సమ్మేళనంలో ఒకరికొకరు పాత జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకోవడం సంతోషంగా ఉందన్నారు... జీవితంలో చివరికి మిగిలేవి గత స్మృతులు చేసిన మంచి పనులేనని ఆయన పేర్కొన్నారు.. ఈ సందర్భంగా పదోన్నతులుపొంది రిటైర్ అయిన పూర్వ విద్యార్థులను శాలువాలతో సత్కరించారు... సమ్మేళనాన్ని విజయవంతం చేసిన ఖమ్మం ప్రాంతానికి చెందిన పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.. ఈ సమయంలో నిర్వాకులుసీతారామయ్య.. వి వెంకటేశ్వరరావుఆర్ రమాదేవి డి రమాదేవి ఆర్ రమాదే వివిన్ ఉమా.. సైదయ్య ఎం వెంకటేశ్వరరావు.. నరసింహమూర్తి బాల నారాయణ నవీన్.. హరి కిషన్ రావు.... సమ్మిరెడ్డి అప్పారావు బొల్లు నాగేశ్వరరావు చేరాలు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జి రామ్ జి బిల్ ను ఉపసంహరించుకోవాలి ..

- బిజెపి వక్రబుద్ధిని ప్రజల గమనిస్తున్నారు..
- సుజాతనగర్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా..
- ముఖ్య అతిధి గా పాల్గొన్న
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 21 (అక్షరం న్యూస్)
సుజాతనగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు పార్టీ మండల అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా జి రామ్ జి బిల్లును ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు పాల్గొని ఆయన మాట్లాడుతూ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ పేదలకు ఉపయోగపడే విధంగా ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని , కానీ నేడు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథక స్వరూపాన్ని మార్చి కేంద్రం ప్రభుత్వం జి రామ్ జి బిల్లు ప్రవేశపెడుతుందని దీనిని ఉపసహరించుకోవాలని , పథకంలో అనేక మార్పులు చేసి పథకాన్ని నిర్వీరియం చేయడానికి కుట్ర పన్నుతుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ మాజీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు , మాజీ ఏఎంసి చైర్మన్ రాంబాబు ,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లింగం.పిచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు నర్రా అజయ్,వజ్జా శ్రీను,రాందాస్ ,నాగేశ్వరావు, యువజన కాంగ్రెస్ నాయకులు అబీద్,కోటేష్, గ్రామ సర్పంచ్ లు కిన్నెర.వెంకన్న, వజ్జారామారావు, శ్రీకాంత్,నాగమణి, ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్స్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు .



# తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం...

- నాపై కుట్ర జరుగుతోంది..
- చట్టపరంగా బుద్ధి చెబుతాం....
- ఆ కంపెనీతో నాకు ఎలాంటి సంబంధం లేదు..
- రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకే ఈ అబద్ధపు కేసులు: ప్రెస్ మీట్‌లో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు కీలక వ్యాఖ్యలు.



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 21. (అక్షరం న్యూస్/
తన ఎదుగుదలను అడ్డుకోవడానికి ప్రత్యర్థులు నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని, అందులో భాగంగానే తనపై అక్రమ కేసులు బనాయించారని పార్టీ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు. పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక, కొంతమంది దుష్టశక్తులు ఏకమై తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వివాదాస్పద కంపెనీలో తనకు భాగస్వామ్యం ఉందని వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. "సదరు కంపెనీలో నాకు ఎటువంటి వాటా (%హాష్ట్ఖుతీవ%) లేదు, ఎటువంటి భాగస్వామ్యం (%ఖ్ఖుతీఅవతీంష్ట్రఱజూ%) లేదు. కేవలం ఆ కంపెనీ వ్యక్తులు నాకు తెలుసు అన్న కారణంతో నన్ను ఈ కేసులోకి లాగడం అత్యంత దురదృష్టకరం" అని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుత పరిస్థితులపై స్పందిస్తూ, "ధర్మం ఎప్పుడూ నిజాయితీ పక్షాన ఉంటుంది. తాత్కాలికంగా అధర్మం గెలిచినట్లు అనిపించినా, తుది విజయం మాత్రం సత్యానిదే అవుతుంది" అని వ్యాఖ్యానించారు. చట్టంపై మరియు పోలీసు వ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని, విచారణలో భాగంగా పోలీసులు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తామని, పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఆయన తెలిపారు.దురుద్దేశపూర్వకంగా తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. చట్టపరంగా పోరాటం చేసి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడమే కాకుండా, తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వారిపై పరువు నష్టం (%ణవటఖుఎఫ్అశీఅ ాబఓ%) దావా వేస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల్లో ఉన్నంత మాత్రాన ఎవరిపై పడితే వారిపై ఆరోపణలు చేయడం సరికాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు.చివరగా, తనను నమ్ముకున్న కార్యకర్తలు, మిత్రులు మరియు ప్రజలు అధైర్య పడకూడదని, సత్యం త్వరలోనే వెలుగులోకి వస్తుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, మీడియా ఇంచార్జి డా.నెల్లూరి బెనర్జీ, ఉపాధ్యక్షులువీరవల్లి రాజేష్ గుప్తా, సుదర్శన్ మిశ్రా, రజినీ రెడ్డి, మనీ, సోషల్ మీడియా ఇన్చార్జి శ్రీకృష్ణ, సీనియర్ నాయకులు సుబ్బారావు,రుద్ర గాని మాధవ్, మేకల నాగేందర్, తడుపునూరి రవీందర్ పాల్గొన్నారు

## తల్లాడ సర్పంచ్ పెరిక . నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) ని

# సన్మానించిన ఉద్యమకారుడు కొలిపాక రామచంద్రరావు





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /డిసెంబర్ 21 (అక్షరం న్యూస్)

తల్లాడ కొత్తగూడెం రోడ్ లో గల రెండవ దశ తెలంగాణ ఉద్యమ కారుడు

(టీఆర్ఎస్ పార్టీ)మరియు బి ఆర్ యస్ పార్టీ వ్యవస్థాపక క్రియాశీలక సభ్యుడు కొలిపాక రామచంద్రరావు గృహం లో తల్లాడ నూతనం గా ఎన్నిక ఐన సర్పంచ్ పెరిక. నాగేశ్వర రావు (చిన్నబ్బాయి) ని, ఉపసర్పంచ్ కర్నాటి. లక్ష్మారెడ్డి ని,3 వ వార్డు మెంబర్ సరికొండ. శ్రీనివాసరాజు ని కొలిపాక కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించారు. వీరితో పాటు ముఖ్య అతిధులు గా హాజరైన బి ఆర్ యస్ మండల అధ్యక్షుడు రెడ్డెం. వీర మోహన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దుగ్గిదేవర వెంకట లాల్, టిడిపి మండల నాయకులు ధూపాటి భద్రరాజు ని కూడా ఘనంగా కొలిపాక కుటుంబ సభ్యులు రామచంద్ర రావు, వెంకట కృష్ణారావు, సుబ్బారావు, వీరిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పెరిక.నాగేశ్వర రావు మాట్లాడుతూ నా మీద నమ్మకంతో తల్లాడ సర్పంచిగా గెలిపించిన మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కోమ్మినేని సత్యనారాయణ, సరికొండ.కస్తూరి రాజు, కటికి.నరసింహా రావు,నాగేశ్వర రావు, శ్రీనివాస రెడ్డి, కాలేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## భారీ జన సందోహంతో...

# అన్నారుగూడెంలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయోత్సవ ర్యాలీ..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /డిసెంబర్ 21 (అక్షరం న్యూస్)

అన్నారుగూడెంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా గొడ్ల ప్రభాకర్



అఖండ విజయం సాధించిన సందర్భంగా ఆదివారం ఆ పార్టీ శ్రేణులు విజయోత్సవ ర్యాలీ అత్యధిక మంది ప్రజానీకంతో కోలాట నృత్యాలతో,డప్పు వాయిద్యాలతో ఈ విజయోత్సవ ర్యాలీని చేపట్టారు.తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు నేతృత్వంలో జరిగిన ఈ మహా ర్యాలీ కనీ విని ఎరగని రీతిలో పరిసర ప్రాంత ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అభిమానులు,దొడ్డ శ్రీనివాసరావు అనుచరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జరిగిన అభినందన సభలో నాయకులు మాట్లాడుతూ మాపై విశ్వాసం ఉంచి గ్రామాభివృద్ధికి అడుగులు వేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ,మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామ అభివృద్ధే ధ్యేయంగా మా శక్తి కి మించి కష్టపడి గ్రామాన్ని మరింత అభివృద్ధి



దిశగా తీసుకెళ్లేందుకు శక్తికి మించి పాటుపడతామని తెలియజేశారు.కుల మతాలు,పార్టీ విభేదాలు,వర్ణ వివక్షలు లేకుండా కష్టపడి పని చేస్తామని మాట ఇస్తూ మీ అందరి ఆదరాభిమానాలకు మరొకసారి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సభాముఖంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు అన్నారుగూడెం గ్రామం సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీర మోహన్ రెడ్డి,ఆ పార్టీ మండల కార్యదర్శి దుగ్గిదేవర వెంకటలాల్, బాలపేట గ్రామపంచాయతీ సర్పంచ్ కోసూరి ధనలక్ష్మి, తల్లాడ



గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్నబ్బాయి, ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, అన్నారుగూడెం గ్రామ సీనియర్ నాయకులు బొమ్మగాని నాదం, గోవిందు శ్రీనివాసరావు (ట్రాక్టర్),సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, టిడిపి నాయకులు దుగ్గినేని వెంకటయ్య, బిజెపి నాయకులు ఆపతి వెంకట రామారావు,పొన్నం కృష్ణయ్య,దొడ్డ చిన్న శ్రీనివాసరావు, మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, సుంకర రోశయ్య, రాజారావు,పులి నరసింహయ్య,గోన వీరయ్య,షేక్ బాబు, మాగం వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అధికంగా పాల్గొన్నారు.



# జై జగన్ అంటూ హెూరెత్తిన నినాదాలు...

- వీరబాబు ఆధ్వర్యంలో ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు....
- జగన్ నినాదాలతో మారుమోగిన
- నూతనకల్ గ్రామంలో...



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/తల్లాడ డిసెంబర్ 21 (అక్షరం న్యూస్)

ఏపీ మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.. తల్లాడ మండల కేంద్రంలో నూతనకల్ గ్రామంలో జగన్ వీరాభిమాని వీరబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. అనంతరం జగన్ పాటలతో గ్రామం మొత్తం హెూరెత్తింది, బాణాసంచాలు కాల్చి,స్వీట్లు పంపిణీ చేసి జగన్ పాటలతో యువత




డాన్సులు వేశారు.ఈ సందర్భంగా నూతన కాల్ జగన్ యూత్ వీరబాబు మాట్లాడుతూ




తెలంగాణలో పార్టీ క్యాడర్ లేకపోయినా భవిష్యత్తులో ఒకవేళ వైఎస్ఆర్సిపి అవకాశం ఇస్తే పార్టీని ముందుకు తీసుకు వెళ్లేందుకు యువసేన ఎల్లవేళలా పార్టీ కొరకు పనిచేస్తుందని తెలియజేశారు. ఈ వేడుకలలో వైఎస్ఆర్సిపి నాయకులు ముదిరాజు వీరబాబు, రాకేష్, పసుమర్తి హరీష్,రెహమాన్, సిద్దు, షేక్ పాషా,



రాకేష్, పసుమర్తి హరీష్,ముఖ్య అనుచరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## లక్ష్మంపురం సర్పంచ్ ఉప సర్పంచ్

## వార్డ్ మెంబర్లను సన్మానించిన.. వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ డిసెంబర్ 21/తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన శ్రీమతి ఇనపనూరి అచ్చమ్మ ని శాలువాతో సత్కరించి వార్డ్ మెంబర్స్ కి లక్ష్మీపురం గ్రామ ప్రజలకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , మల్లవరం సర్పంచ్ కటికి కిరణ్ కుమార్, లక్ష్మీపురం ఉపసర్పంచ్ బండి బాలశౌరి, ఓబుల సీతారామరెడ్డి, భాగం ప్రభాకర్ చింటూ, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్ లక్ష్మీపురం గ్రామ ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర సదస్సు విజయవంతం

- ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భానుప్రియ.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / డిసెంబర్ 21 / అక్షరం లీగల్ న్యూస్ - : ఈనెల 20వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఇండియాన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) రాష్ట్ర 5వ సదస్సును విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, న్యాయవాది భానుప్రియ కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం కొత్తగూడెం కోర్టు లైబ్రరీ హాల్ నందు జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఐ.ఎల్.పీ.ఏ న్యాయవాదుల సదస్సుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లాలోని న్యాయమూర్తులు, 33జిల్లాల న్యాయవాదులు వందలాదిగా హాజరై సదస్సును జయప్రదం చేశారని,సదస్సు నిర్వహించుటకు సహకరించిన కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కీనేని సత్యనారాయణకు, న్యాయవాదులకు, మీడియా ప్రతినిధులకు ధ్యాన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లాలో బలోపేతం చేయుటకు కృషి చేస్తామని, అసలు అంబేద్కర్ ఏం చెప్పాడు ? ఆయన దేశానికి ఏం చేశాడు ? నేటి పాలకులు ఏం చేస్తున్నారు అని నేటితరం యువత చర్చించుకోవాల్సిన అవసరం ఉందని,అంబేద్కర్ అనగానే రాజ్యాంగం రాశాడు.రిజర్వేషన్లు ఇచ్చాడనే ఒక పరిమిత అర్థంలో చూస్తున్నారని అలా కాకుండా అంబేద్కర్ అంటరానితనం,కులవివక్షపై అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ ఇంటికి రాజ్యాంగ పుస్తకాలు అందించాలని నిర్దేశించుకున్నామని త్వరలో ఈకార్యక్రమం ప్రారంభిస్తామని తెలిపారు.

ఈకార్యక్రమంలో ఐ.ఎల్.పీ.ఏ న్యాయవాదులు గోపికృష్ణ, యెర్రా కామేష్, సాదిక్ పాషా, అంబటి రమేష్, మారపాక రమేష్ కుమార్, వడ్లకొండ హరి తదితరులు పాల్గొన్నారు.

## అతిగా కూర్చుంటే గుండెకు చేటు

గంటలకొద్దీ కదలకుండా కూర్చుంటున్నారా? అయితే గుండెకు చేటు తెచ్చిపెట్టుకుంటున్నట్టే. ఎక్కువసేపు కూర్చొని, ఒరిగి లేదా పడుకొని (రాత్రి నిద్ర కాదు) తక్కువ శక్తి ఖర్చయ్యే పనులతో గడిపేవారికి గుండె వైఫల్యం, గుండె జబ్బుతో మరణించే ముప్పు పెరుగుతున్నట్టు మాస్ జనరల్ బ్రైగమ్ పరిశోధకుల అధ్యయనంలో తేలింది. అతిగా కూర్చునేవారు ఒక మాదిరి నుంచి తీవ్రమైన వ్యాయామాలు చేసినా అవి గుండెజబ్బు ముప్పును తగ్గించుకోవటానికి సరిపోవటం లేదనీ పరిశోధకులు గుర్తించారు. ఉదయమో, సాయంత్రమో బాగానే వ్యాయామం చేస్తున్నాం కదా, ఎక్కువసేపు కూర్చున్నా ఏమీ కాదని చాలామంది భావిస్తుంటారు. ఇది తప్పని తాజా అధ్యయనం హెచ్చరిస్తోంది. వ్యాయామాలు, శారీరక శ్రమ చేసినా బద్ధకంగా ఎక్కువసేపు గడిపితే గుండెజబ్బు ముప్పు అలాగే పొంచి ఉంటోందని పరిశోధకులు చెబుతున్నారు. అలాగని నిరాశ పడాల్సిన పనిలేదు. చురుకుగా గడిపే సమయాన్ని పెంచుకుంటే వీటి ముప్పును గణనీయంగా తగ్గించుకోవచ్చని పరిశోధకులు భరోసా ఇస్తున్నారు. ఈ అధ్యయనంలో కూర్చుంటున్న సమయానికీ భవిష్యత్ గుండెజబ్బుల ముప్పులకూ మధ్య సంబంధాన్ని విశ్లేషించారు. మెషిన్ లెర్నింగ్ ఆల్గోరిథమ్‌ల సాయంతో బద్ధకం తీరుతెన్నులను పరిశీలించారు. ఎక్కువసేపు కూర్చునేవారికి గుండెలయ తప్పటం, గుండెపోటు, గుండె వైఫల్యం, గుండెజబ్బులతో మరణించే ముప్పులన్నీ పెరుగుతున్నట్టు తేలింది. రోజుకు 10.6 గంటల సేపు కూర్చునేవారికి గుండె వైఫల్యం, గుండెజబ్బుతో మరణించే ముప్పు 40-60% ఎక్కువగా ఉంటున్నట్టు బయటపడింది. అందువల్ల రోజులో కూర్చోవటం తగ్గించి, ఎక్కువసేపు చురుకుగా ఉండటానికి ప్రయత్నించాలని పరిశోధకులు సూచిస్తున్నారు. అతిగా కూర్చోవటం పొగ తాగటంతో సమానమని ఇంతకు ముందూ వెల్లడైంది. తాజా అధ్యయన ఫలితాలు దాన్ని మరింత బలపరుస్తున్నాయి.

## అన్నం రొట్టెల్లోకి మాంసం వేపుడు

**షెఫ్ స్పెషల్**

కేరళ, తమిళనాడుల్లో మిరియాల మటన్ వేపుడు ప్రసిద్ధం. మాంసాన్ని నెయ్యితో వేయించి, మిరియాల మసాలా, కరివేపాకు జోడించే ఈ వంటకం మంచి వాసనతో ఘుమఘుమలాడుతుంది..కావలసినవి: బోన్‌లెస్ మటన్ - అర కిలో, నెయ్యి - 4 టేబుల్ స్పూన్లు, ఉల్లిపాయ - పెద్దది 1, అల్లం-వెల్లుల్లి పేస్ట్ - 5 చెంచాలు, పెరుగు - 3 టేబుల్ స్పూన్లు, కరివేపాకు - 2 రెబ్బలు, నిమ్మరసం - టేబుల్ స్పూన్, ఉప్పు - తగినంత, స్టార్‌మొగ్గ - 1మసాలా కోసం: మిరియాలు - టేబుల్ స్పూన్, ధనియాలు - ఒకటిన్నర టేబుల్ స్పూన్, జీలకర్ర, సోంపు - చెంచా చొప్పున, కశ్మీరీ ఎండుమిర్చి - 3, గుంటూరు ఎండుమిర్చి - 2, లవంగాలు - 4, దాల్చిన చెక్క - అంగుళం ముక్కతయారీ: మాంసాన్ని చిన్న ముక్కలుగా కోసుకోవాలి. ఉల్లిపాయ సన్నగా తరగాలి. మసాలా దినుసులను పచ్చి వాసన పోయే వరకూ వేయించి.. చల్లారాక గ్రైండ్ చేయాలి. మాంసంలో పెరుగు, ఉప్పు, సగం మసాలా పొడి కలిపి రెండు గంటలు మ్యారినేట్ చేయాలి. రాత్రంతా నానబెడితే మరీ మంచిది. ఈ మాంసంలో తగినన్ని నీళ్లు పోసి నాలుగు విజిల్స్ వచ్చే వరకూ కుక్కర్‌లో ఉడికించాలి.

## ప్రజల తీర్పుతో పదవుల్లోకి నేడు

- **గ్రామ పంచాయతీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం**

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-21(అక్షరం న్యూస్)

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న నూతన సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు వార్డ్ మెంబర్లు నేడు అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్న ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గం గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, అంతర్గత రహదారులు, విద్యుత్, పచ్చదనం, సంక్షేమ పథకాల సమర్థ అమలుకు ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేయనుంది. ప్రజలతో సమన్వయంతో పారదర్శక పాలన అందించడమే తమ ప్రధాన లక్ష్యమని వారు పేర్కొన్నారు. ప్రమాణ స్వీకారంతో గ్రామ పాలనలో నూతన ఉత్సాహం నెలకొననుండగా, అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయనే ఆశాభావాన్ని గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.

## ప్రశాంత వాతావరణంలో సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించుకోవాలి

జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్



కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 21/అక్షరం న్యూస్: జమ్మికుంట మండల పరిధిలోని గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవాలను సోమవారం రోజున నిర్వహిస్తున్నందున ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజలు ప్రశాంత వాతావరణంలో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా పట్టణ సీఐ రామకృష్ణ మాట్లాడుతూ ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం డీజేలు, భారీ శబ్ద వ్యవస్థలను ఉపయోగించరాదని అలాగే ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ర్యాలీలు రోడ్లపై ట్రాఫిక్ కు అంతరాయం కలిగించే చర్యలు చేయకూడదని తెలిపారు. పోలీస్ శాఖ నిబంధనలను అతిక్రమించినట్లయితే సంబంధిత వ్యక్తుల పైన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. శాంతియుత వాతావరణం లో ప్రమాణస్వీకారం ఉత్సవం నిర్వహించుకోవాలని సిఐ తెలిపారు.

## ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- **గంగారం ఎస్ ఐ బి రవికుమార్**




మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 21(అక్షరం న్యూస్) గంగారం మండలం లోనిసోమవారం జరగనున్న సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కొత్త గూడ ఎస్ ఐ ఇమ్మడి రాజకుమార్ సూచించారు.కొత్త గూడ మండల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాలు జరగనున్న నేపథ్యంలో, ఆయా కార్యక్రమాలను ప్రజలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ,ప్రమాణ స్వీకార కార్యక్రమాలు, వేడుకల సందర్భంగా డీజేలు, భారీ శబ్ద వ్యవస్థలు వినియోగించరాదనిఅలాగే ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ర్యాలీలు, రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే చర్యలు చేపట్టరాదని , ఈ సందర్భంగా పోలీస్ నిబంధనలను అతిక్రమించినట్లయితే, సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు అందరూ పోలీస్ శాఖకు సహకరించి, శాంతియుతంగా ప్రమాణ స్వీకారోత్సవాలను విజయవంతంగా,నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు




కరీంనగర్/జమ్మికుంట/డిసెంబర్ 21/అక్షర న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా లో మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజకుమార్, ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జరగబోయే ఎంపిటిసి, జడ్పిటిసి, మున్సిపాలిటీ ఎన్నికల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయం సాధించబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, బిఆర్ఎస్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త రవీందర్ రావు మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, మాజీ కౌన్సిలర్లు,వార్డ్ అధ్యక్షులు,బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు...

## లేఖ సాహిత్యసేవా రత్న అవార్డు అందుకున్న.. సీనియర్ జర్నలిస్టు కవి మోటూరి నారాయణరావు




శేరిలింగంపల్లి డిసెంబర్ 21 శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్ట్ %ట% కవి రచయిత మోటూరి నారాయణరావుకు లేఖ సాహిత్య రత్న అవార్డు పురస్కారం లభించింది. నగరంలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్ సంస్థ ప్రాంగణంలో జరిగిన లేఖ ఆన్యువల్ సెలబ్రేషన్స్ కార్యక్రమంలో సమాజ సేవకులు, సాహితీ వేత్తలకు అవార్డుల ప్రధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బోర్డు సభ్యులు, ఆల్ ఇండియా శిష్టకరణ సంఘం అధ్యక్షులు డివీ కృష్ణారావు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అగ్రనాయకులు పోలుహమంతి ఉమామహేశ్వరరావు, అక్కుమహంతి రాజా, ఇతర రాష్ట్రాల నాయకులు, లేఖ టీ ప్రతినిధులు జేవీ చంద్రబాబు, మంత్రి నరసింహ రావు, ఎస్.నరహరినాథ్, దశమంత్రి నరేశ్, ప్రముఖ సాహితీ వేత్తలు శేఖరమంత్రి, సదాశివుని లక్ష్మణ రావు సమక్షంలో సాహితీ చైతన్య కిరణాలు వ్యవస్థాపక అధ్యక్షులు బోగెల ఉమాకవి చేతుల మీదుగా మోటూరి నారాయణరావు లేఖ సాహిత్య సేవారత్న అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కవి, జర్నలిస్ట్ మోటూరి నారాయణరావు మాట్లాడుతూ.. రెండున్నర దశాబ్దాల పాత్రికేయ జీవితంలోనూ, సాహిత్య , సామాజిక సేవలు చేయటంలోనూ తనకు ఆత్మ సంతృప్తి ఉందన్నారు. కలం కేవలం కాసుల కోసమే కాకుండా సమాజాన్ని చైతన్యవంతం చేయటానికి ఉపయోగపడాలన్నారు. తెలుగు వెలుగు సాహిత్య వేదిక, శేరిలింగంపల్లి రచయితల సంఘం, ఎస్ వీ ఫౌండేషన్ వంటి సామాజిక, సాహిత్య సంస్థల ద్వారా చేసిన సేవలకు గుర్తింపుగా తానా వంటి సంస్థలు, లేఖ పత్రిక వంటి సంస్థల ద్వారా సాహిత్య సేవా రత్న అవార్డును అందుకోవడం సుకృతంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు. తన సాహిత్య సేవలకు గుర్తింపుగా సాహిత్య సేవా రత్న అవార్డును అందించిన లేఖ టీం కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్నికల హామీలను నెరవేరుస్తా..



సుల్తానాబాద్ ,(పెద్దపల్లి జిల్లా), డిసెంబర్ 2, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తానని సర్పంచి ఉప్పు లక్ష్మీ తెలిపారు. ఆదివారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సర్పంచ్ లక్ష్మీ పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారానికి ముందే ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా 50 వేల నిధులు వెచ్చించి వాగులో మంచినీటి పైపులైను వేసి ఇంటింటికి నీటి సరఫరాను ప్రారంభించారు. అలాగే మంచరామి నుంచి కనుకుల వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్త, పిచ్చి మొక్కలను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి ఇంటింటికి వెళ్లి మంచినీటి సరఫరాను పరిశీలించారు. అలాగే గ్రామపంచాయతీ కార్యాలయానికి రంగులు వేయించారు. సర్పంచిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. మంచిరామి సర్పంచ్ గా తనను ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు.

## లో ఓల్టేజీ సమస్యలు లేకుండా చర్యలు

- **సెస్ డైరెక్టర్ సంధుపట్ల అంజిరెడ్డి**



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /డిసెంబర్ -21(అక్షరం న్యూస్ )

విద్యుత్ కోతలు లేకుండా, లో ఓల్టేజీ సమస్య లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని ముస్తాబాద్ మండలసెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి అన్నారు. ఆదివారం ముస్తాబాద్ మండలం చిప్ప ల పల్లి గ్రామ ములో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, సర్పంచ్ మాచెట్టి లక్ష్మణ్ చేతుల మీదుగా 100 కెవి ఏ ట్రాన్స్‌ఫార్మర్ ను ప్రారంభించారు.దీనితో నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, నూతన సర్పంచ్ మాశెట్టి లక్ష్మణ్ ఉప సర్పంచ్ గాడిచర్ల శ్రీనివాస్ నాయకులు పడిగే ఆంజనేయులు తడెపు ఎల్లం గాడిచర్ల రామచంద్రం. రైతులు పాల్గొన్నారు


## ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టులే




మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 21/అక్షరం న్యూస్ :- ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేది కమ్యూనిస్టులేనని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు. ఆదివారం కేసముద్రం మున్సి పాలిటీ పరిధిలోని అమీనాపురం గ్రామంలో సిపిఐ శతజయంతి ఉత్సవాల సందర్భంగా సిపిఐ గద్దెకు రంగులు అద్దిన అనంతరం మాట్లాడుతూ భారత స్వాతంత్ర భారత దేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం సందర్భంగా జరిగిన పోరాటాల్లో భారత కమ్యూనిస్టు పార్టీకి గణనీయమైన చరిత్ర ఉన్నదని కమ్యూనిస్టు పార్టీ లేకపోతే తమకు ఎదురు ఉండగానే ఉద్దేశంతోనే మోదీ ప్రభుత్వం పోరాట ఉద్యమ చరిత్రను వక్రీకరిస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మతోన్మాదాన్ని రెచ్చకొడుతూ, ఆర్థిక,రాజకీయ అరాచకాలకు కేంద్ర బిజెపి సర్కార్ పాల్పడుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం కొనసాగితే భవిష్యత్తులో కార్మిక, రైతు, యువజన వ్యతిరేక చర్యలు మరింత ఉధృతం అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మేమే నిజమైన దేశభక్తులమని చెప్పుకుంటున్న బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలకు చెందాల్సిన సంపదను కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు దారాదత్తం చేయడమే దేశభక్త అని ప్రశ్నించారు. భారత స్వాతంత్రం పోరాటం నుంచి ఆ తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం అభివృద్ధి, విద్య, ఉద్యోగ,ఉపాధి, గృహ సమస్యలపై విరోచిత పోరాటం చేసిందని ఫలితంగా అనేక చట్టాలు, హక్కులు సాధించిందని అందుకే కమ్యూనిస్టు పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ 100 సంవత్సరాలుగా ప్రజల పక్షాన నిలబడుతుందని అన్నారు. డిసెంబర్ 26న సిపిఐ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా కేసముద్రం మండల కేంద్రంలో జరిగే ర్యాలీని జయప్రదం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు జన్ను రాజేందర్ పాల్గొన్నారు.

## పీవీ సేవలు దేశానికి చిరస్థాయిగా నిలుస్తాయి.. ప్రణవ్..

- **అట్టహాసంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహావిష్కరణ.**
- **భవిష్యత్ తరాలకు మార్గదర్శి.**
- **పీవీ జిల్లాకు నా వంతు కృషి చేస్తా..**




కరీంనగర్/హుజురాబాద్/డిసెంబర్ 21/అక్షరం న్యూస్:

భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు చరిత్ర భావి తరాలకు స్ఫూర్తిదాయకమని,దేశం కష్టకాలంలో ఉన్నప్పుడు వారు చూపెట్టిన సంస్కరణలు దేశానికి మార్గదర్శమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం రోజున హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో పీవీ విగ్రహావిష్కరణకు ఆయన హాజరయ్యారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ మా కుటుంబానికి అత్యంత దగ్గరి వ్యక్తి పీవీ అని,దేశ ఆర్థిక వ్యవస్థలో నూతన సంస్కరలను తీసుకొచ్చారని,విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ నవోదయ పాఠశాలలను స్థాపించి అనేక పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపారని అలాంటి మహా నాయకుడి గురించి మాట్లాడే అవకాశం నాకు రావడం గొప్ప అనుభూతిగా ఉందని అన్నారు.గత కొన్నేళ్లుగా ఈ ప్రాంతం వారు హుజురాబాద్ ను పీవీ జిల్లాగా చేయాలని కోరారని,నా వంతుగా పునర్విభజన జరిగే కార్యక్రమంలో పీవీ జిల్లాకు కృషి చేస్తాననీ తెలిపారు.

## సెల్ ఫోన్ మాట్లాడుతూ ఆర్టీసీ బస్ డ్రైవింగ్

- **ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఆర్టీసీ డ్రైవర్**

కరీంనగర్/చిగురు మామిడి/డిసెంబర్ 20 (అక్షరం న్యూస్)



రాష్ట్రంలో రోజు ఏదో చోట ఆర్టీసీ బస్సు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ, కొందరు ఆర్టిసి డ్రైవర్ల తీరు మాత్రం మారడం లేదు. ఒక చేతితో సెల్ ఫోన్, మరో చేతితో డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్, ప్రజల ప్రాణాలు పోతున్న పట్టించుకోని ఆర్టీసీ డ్రైవర్లు. వివరాల్లోకి వెళితే... కరీంనగర్ నుండి ఇందుర్తి, నవాబుపేట మీదుగా, హుస్నాబాద్ వెళ్లే ఆర్టీసీ బస్సు ఆదివారం మధ్యాహ్నం ఆర్టీసీ డ్రైవర్ కరీంనగర్ నుండి ఇందుర్తికి వచ్చేలోపు దాదాపుగా నాలుగు ఫోన్ కాల్స్ మాట్లాడుతూ... ఒక చేత సెల్ ఫోన్, మరో చేత ఆర్టీసీ బస్ డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను భయాందోళనకు గురి చేశాడు. ఇటీవల పెరుగుతున్న బస్సు ప్రమాదాలు. అయినా మారని ఆర్టీసీ డ్రైవర్ల తీరు. నిబంధనల ప్రకారం డ్రైవర్ లు విధుల్లో చేరే ముందు వారి చరవాణి (సెల్ ఫోన్), స్విచ్ ఆఫ్ చేసి డిపోలో సెక్యూరిటీ, అధికారి వద్ద డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. కానీ ఇలాంటివి డ్రైవర్లు మాత్రం పట్టించుకోవడం లేదు. నిబంధనలో తుంగలో



తొక్కుతున్నారు. డ్రైవింగ్ లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు. డ్రైవింగ్ లో నిర్లక్ష్యంగా, సెల్ ఫోన్ వినియోగిస్తూ, విధులు నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ప్రజా ప్రభుత్వంలో మత్స్యకారులకు పెద్దపీట

- కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి.



మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 21/అక్షరం న్యూస్ :-మత్స్యకారుల సంక్షేమానికి రేవంత్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేసిందని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి అన్నారు.మత్స్యశాఖ వంద శాతం రాయితీతో ప్రభుత్వం ఇస్తున్న మత్స్యశాఖ ద్వారా అందిస్తున్న ఉచిత చేప పిల్లలను చైర్మన్ సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కేసముద్రం విలేజ్ దర్గా చెరువులో వదిలి వేశారు. ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గంగపుత్రుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోని చెరువులలో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ఇప్పటికే కుంటలు,చెరువులకు ఉచిత చేప పిల్లలను అందించగా మత్స్య శాఖ అధికారుల ద్వారా ఆయా సంఘాలతో ద పంపిణీ చేయడం జరిగిందనీ తెలిపారు. చేపల ఉత్పత్తి గణనీయంగాపెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ప్రత్యేకంగా ముదిరాజులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ముదిరాజుల సమస్యల పరిష్కారం కోసం కృషి స్తున్నామని అన్నారు. అదేవిదంగా గ్రామీణ ప్రాంతాలఆర్థికాభివృద్ధిలో మత్స్యోత్పత్తి చాలా కీలక పాత్రపోషిస్తుందన్నారు. చేప పిల్లలను చెరువులో వదలడం ద్వారా స్థానిక మత్స్యకారులు ఆదాయం పెరగడమే కాకుండా, ప్రజలకు పోషకాహార భద్రతనుకూడా మెరుగు పరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధానలక్ష్యమన్నారు. ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని రకాల సహాయాలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. రైతులు, యువకులు,మహిళా సంఘాలు ఈ కార్యక్రమాలను సద్వి నియోగం చేసుకుని, ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, నాయకులు బండారు దయాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గుండెల సంపత్, కొమ్ము నరేష్, గుండెల నాగరాజు, గూబ వెంకటయ్య, గైరబోయిన మురళీ, గుండు నగేష్,గుండెల కుమార్, సంఘం సభ్యులు, మత్స్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే కాంట్రాక్టర్ కూలి కుటుంబానికి సమ్మి గౌడ్ చిలువేరు పరామర్శ





అనంతరం మృతుని కుటుంబానికి 1 క్వింటా బియ్యం రూ.3 వేలు ఆర్థిక సాయం

మహబూబాబాద్ /కేసముద్రం /డిసెంబర్ 21/అక్షరం న్యూస్ :-కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురం కు చెందిన రైల్వే కాంట్రాక్టర్ కూలి వంతడుపుల సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా కాలనీ వాసులు మిత్రులు వెంకట్ కన్నా,దండు శ్రీను లు విషయం చేరవేయగా వెంటనే సమ్మయ్య భార్య రాధ, కుమార్తెలు ఉపేంద్ర,గీత, సరితలను పరామర్శించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి మనోధైర్యాన్ని కల్పించారుమున్సిపాలిటీ పరిధిలో గల సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ అనంతరం సమ్మి గౌడ్ వారి కుటుంబానికి 1 క్వింటా బియ్యం, రూ.3000/- ఆర్థిక సహాయం అందజేసారు..ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో కానీ,మండల కేంద్రంలోని ప్రతీ గ్రామం లో కులమతాలకు,రాజకీయాలకతీతంగా బలహీన వర్గాల నిరుపేద కుటుంబాలకు, అండగా నిలుస్తూ ఆపద్బాంధవుడిలా భరోసా కల్పిస్తూ ఆ కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పిస్తూ చిలువేరు సమ్మయ్య గౌడ్ చేస్తున్న సేవలను గ్రామస్తులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అమీనాపురం మాజీ సర్పంచ్ పురం రమేష్,దండు శ్రీను, కంటిపూడి అరుణ్ కుమార్,వేల్పుగొండ ఏలియా,కళ్యాణ్, శ్రీనివాస్,సామ సుధాకర్ రెడ్డి,యాకన్న,కొంగర రామ్మూర్తి,గడిపల్లి యాకయ్య,జన్ను శ్రీను, వేల్పుగొండ యాకమ్మ, జొన్న సుశీల, ఇనుముల సుజాత, కొంగర స్వర్ణలత,భోగం రమ,దండు శ్యామల, ముత్యాల కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో

# ఘనంగా రాష్ట్రస్థాయి కరాటే పోటీలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

విద్యతో పాటు శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే లక్ష్యంతో విశ్వభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఎన్టీపీసీ పరిధిలోని ఎస్ఎస్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఈ పోటీలను ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వాహకులు కే. మొండయ్య ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్. కుమార్ మాట్లాడుతూ, పిల్లలు చదువుతో పాటు కరాటే వంటి క్రీడల్లో నైపుణ్యం సాధించేందుకు పాఠశాల యాజమాన్యాలు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కరాటే విద్య పిల్లల్లో క్రమశిక్షణ, ఆత్మరక్షణ నైపుణ్యాలు పెంపొందిస్తుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీలకు చెందిన కరాటే మాస్టర్లు, విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. మొత్తం 40 మంది కరాటే మాస్టర్లు, సుమారు 600 మంది విద్యార్థులు వివిధ విభాగాల్లో తమ ప్రతిభను చాటుకున్నారు.కార్యక్రమ ప్రారంభంలో కే. మొండయ్య గురువు శ్రీనివాసన్ జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. పోటీల నిర్వహణలో కరాటే మాస్టర్లు వసంత్ కుమార్, సంపత్ కుమార్ కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలో విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్, హెడ్మాస్టర్ తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఇన్చార్జిలు జగన్, శ్రీనివాస్, మధుకర్తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రోత్సాహం ఇస్తూ జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులను పంపుతున్నామని, తొలిసారిగా తమ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.మొత్తంగా ఈ రాష్ట్రస్థాయి కరాటే పోటీలు క్రీడా స్ఫూర్తిని మరింత పెంపొందిస్తూ ఘన విజయాన్ని సాధించాయని నిర్వాహకులు తెలిపారు.








# ఎన్టీపీసీలో హరే కృష్ణ సత్సంగం..!

- సంతరించుకున్న ఆధ్యాత్మిక శోభ



జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీలో ఆదివారం హరే కృష్ణ సత్సంగం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. అన్నపూర్ణ కాలనీలోని చల్ల రాజిరెడ్డి నివాసంలో హరే కృష్ణా సత్సంగం ప్రతినిధురాలు బైరి సుజాత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సత్సంగం భక్తులను ఆధ్యాత్మికంగా మంత్ర ముగ్ధులను చేసింది.ఈ సందర్భంగా పిన్నింటి సమ్మిరెడ్డితో కలిసి భగవద్గీత పారాయణం అద్భుతంగా సాగింది. శ్రీకృష్ణుని విగ్రహం ఎదుట భక్తులు "హరే కృష్ణా హరే కృష్ణా%ొ% కృష్ణ కృష్ణా హరే హరే%ొ%" అంటూ నామస్మరణ చేస్తూ ప్రార్థనలు నిర్వహించారు. సత్సంగం అంతా భక్తి రసంతో నిండిపోయి, అన్నపూర్ణకాలనీ వాతావరణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో బిల్లా శ్రీదేవి, సానికొమ్ము రమాదేవి, గోలివాడ చంద్రకళ, మంజుల, రత్నమాల, రిజిత, కొండు రమాదేవి, లావణ్య, శకుంతల, సుమతి, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

# మెనూర్ సర్పంచ్ ప్రమాణ స్వీకారణకు ఆహ్వానం



మద్నూర్ / డిసెంబర్ 21 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ మండలం మెనూర్ సర్పంచ్ ప్రమాణ స్వీకరానికి గ్రామస్థులు హాజరు కావాలని సర్పంచ్ అశోక్ పటేల్ జంషెడ్ వార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. మెనూర్ గ్రామంలో ఉన్నటువంటి అన్ని వర్గాల వారు, పంచాయతీ ద్వారా గ్రామ అభివృద్ధి కోసం ప్రమాణ స్వీకారణం లో పాల్గొనాలని కోరారు. తేది 22 ( సోమవారం ) రోజున ఉదయం 10:30 నిమిషాలకు గ్రామ పంచాయతిలో సర్పంచ్ ప్రమాణ స్వీకారం ఉన్నదని తెలిపారు. గ్రామస్తులు ప్రమాణ స్వీకరానికి పాల్గొని ఆశీర్వాదలు అందించాలని కోరారు. రాజకీయ పార్టీలకు సంబంధం లేకుండా అందరు ఆహ్వానితులని సర్పంచ్ అశోక్ పటేల్ తెలిపారు.

# తగాదాలు పెట్టుకోకండి

- లోకదాలత్ లో చిన్నచిన్న కేసులను పరి ష్కరించుకోండి
- ఎల్లారెడ్డి మున్సిపల్ మహిళా న్యాయమూర్తి: సుష్మ
- లోక్ అదాలత్ లో 57 క్రిమినల్ కేసుల పరిష్కారం



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ డిసెంబర్ 21/ అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి పట్టణంలోని ము న్సిఫ్ కోర్టులో ఆదివారం లోక్ అదాలత్ ను నిర్వహించి57 కేసులను పరిష్కరించినట్లు ఎల్లారెడ్డి మహిళన్యాయమూర్తి సుష్మ తెలి పారు లోక్ అదాలత్ లోప్రజల మధ్య ఉన్న చిన్న సమస్యలు పరస్పరఅంగీకారంతో ప రిష్కరించబడతాయని తెలిపారు రోజు స్టే షన్లచుట్టూతిరిగి విలువైన సమయాన్ని వృ థా చేసుకోకూడదని ఎల్లారెడ్డి మున్సిపల్ ఆవరణలోలోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు ఈ కార్య క్రమంలో బార్ అ సోసియేషన్ మెంబర్స్ గోపాలరావు పద్మ పండరి నామ శ్రీకాంత్ నామశ్రీనివాస్ నవీ ధ్ ఎల్లారెడ్డినియోజక వర్గంలోని ఎల్లారెడ్డి నాగిరెడ్డిపేట లింగంపేట గాంధారి మండలా ల పోలీస్ స్టేషన్ పరిధిలోనీ పోలీసులు ఎ ల్లారెడ్డి సీఐ రాజారెడ్డి ఎల్లారెడ్డి ఎస్ఐ బొజ్జ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609